# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
22-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 62

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

### కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం

లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు

బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు

కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు

మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్,

- మిగతా 2వ పేజీలో



2లో

## బిజెపిలో ఏం జరుగుతోంది!



### కనిపించని మునుపటి ఉత్సాహం

బండి సంజయ్ కుమారుడి వివాదంతో అంతా సైలెన్స్

రోజురోజుకు నేతల మధ్య పెరుగుతున్న విభేదాలు

ఇలా అయితే గ్రేటర్ ఎన్నికల్లో కష్టం

ఆందోళనలో క్యాడర్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ బిజెపిలో వింత వైఖరి కొనసాగుతోంది. పైకి అంత బాగానే ఉన్నా.. లోలోపల మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉంది. నేతల మధ్య విభేదాలు పతాకస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీలో పాత తరం నేతలు.. వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకుల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పైకి మాత్రం ఆల్ ఈజ్ వెల్ అన్నట్టు ఉంది.

- మిగతా 3వ పేజీలో



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు

కాళేశ్వరం,మే21(ఆర్ఎన్ఎ): సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి,



2,3లో

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం



రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా

ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు

23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి

సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



## 'తూర్పు'లో వైసిపి ఫుల్ సైలెన్స్!

పార్టీ కార్యక్రమాలకు ముఖం చాటేస్తున్న నేతలు

నియోజకవర్గాలకు దూరంగా కాపు నాయకులు

ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో కష్టం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ రాజకీయాల్లో అత్యంత కీలకమైన జిల్లా తూర్పుగోదావరి. అక్కడ రాజకీయ చైతన్యం ఎక్కువ. అక్కడ గెలిచే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్ దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చింది. మొన్నటి ఎన్నికల్లో అక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ఒక్క సీటు కూడా రాలేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా

మిగతా 2లో

## ఎస్వీబీసీ చైర్మన్ భర్తీ ఎప్పుడు?!

రెండేళ్లుగా ఖాళీ

చాలామంది ఆశావహుల ఎదురుచూపు



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** తిరుమల తిరుపతి దేవస్థానంలో టిటిడి అధ్యక్ష పదవి తర్వాత ప్రధానమైనది ఎస్వీబీసీ ఛానల్ చైర్మన్ పోస్ట్. గత రెండు సంవత్సరాలుగా ఈ పదవి ఖాళీగా ఉంది. ఇంతవరకు ఆ పోస్టును భర్తీ చేయలేదు.

మిగతా 2లో

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత





## జగన్ జైలుకు వెళ్తే..!?

వైయస్సార్ కాంగ్రెస్ బాధ్యతలు ఎవరు చూస్తారు?

గతంలో అండగా తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల

ఇప్పుడు మాత్రం భార్య భారతి, ఇద్దరు కుమార్తెల పై భారం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్తారా? ఆయన జైలుకు వెళ్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏంటి?



## తృణమూల్ కాంగ్రెస్‌లో చీలిక!

కొత్త ప్రభుత్వం పై ఆందోళనకు మమతా బెనర్జీ పిలుపు

50 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరు

అభిషేక్ బెనర్జీ తీరుపై పార్టీలో తిరుగుబాటు

వామపక్షాలు మాదిరిగానే టిఎంసి బలహీనం

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ లో చీలిక ఖాయమా?

మిగతా 2లో






# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# ఎస్వీబీసీ చైర్మన్ భర్తీ ఎప్పుడు?!

ఈ పదవి కోసం చాలామంది ఆశలు పెట్టుకున్నారు. కానీ ఏపీ సీఎం చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఎస్వీబీసీ ఛానల్ బాధ్యతలను కూడా టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు చూస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో కొత్తవారిని ఎంపిక చేసి బాధ్యతలు కట్టబెడతారని సమాచారం.

**ఎస్విబిసిది ప్రత్యేక స్థానం**

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎస్వీబీసీ ది ప్రత్యేక స్థానం. శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ గా భక్తులకు సుపరిచితం. తిరుమల శ్రీవారి విశేషాలను, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరిస్తోంది ఈ ఛానల్. 2014లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రారంభం అయింది. అయితే ఈ ఛానల్ ను అభివృద్ధి చేసే క్రమంలో ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావుకు అప్పట్లో బాధ్యతలు కట్టబెట్టారు. ఎస్వీబీసీ చైర్మన్గా ఐదేళ్లపాటు ఆయన కొనసాగారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ నటుడు, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ ను ఆ పదవిలో నియమించారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఆయనపై లైంగికపరమైన ఆరోపణలు రావడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. అటు తర్వాత నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే సాయి కృష్ణ యచేంద్రకు ఆ బాధ్యతలు కట్టబెట్టారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో ఆ పదవికి రాజీనామా చేశారు యచంద్ర. గత రెండేళ్లుగా పదవి ఖాళీగా ఉంది.

**చాలామందికి ఆశలు..**

అయితే కూటమి ప్రభుత్వంలో చాలామంది ఆ పదవి పై ఆశలు పెట్టుకున్నారు. టిడిపి తో పాటు జనసేన లో ఉన్న సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆ పదవి కోరుకుంటున్నారు. దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు మురళీమోహన్, నిర్మాత అశ్విని దత్ వంటి వారు ఆ బాధ్యతలు తమకిస్తే నెరవేరుస్తామన్న కోణంలో ఉన్నారు. అయితే ప్రస్తుతం టీవీ5 అధినేత బి.ఆర్ నాయుడు టిటిడి చైర్మన్ గా ఉన్నారు. ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. కొత్త వారి ఎంపిక ఉంటుంది. అప్పుడే ఎస్ వి బి సి చైర్మన్ గా కొత్త వ్యక్తికి బాధ్యతలు కట్టబెట్టే అవకాశం ఉంది.

# విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,మే21(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

# తృణమూల్ కాంగ్రెస్‌లో చీలిక!

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ నుంచి 50 మంది ఎమ్మెల్యేలు బిజెపిలోకి జంప్ చేస్తారా? అప్పుడే తిరుగుబాటు మొదలైందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణా మాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో మమతా బెనర్జీ ఓడిపోయారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. వరుసగా రెండుసార్లు అధికారం చేపట్టిన మమత.. మూడోసారి మాత్రం చతికిల పడాల్సి వచ్చింది.

**ఆందోళనకు ఆదరణ కరువు..**

భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టాక.. ఎంత మాత్రం అవకాశం ఇవ్వకూడదు అని భావించారు మమతా బెనర్జీ. ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలు మొదలుపెట్టారు. నిన్ననే భారీ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. 80 మందికి పైగా ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 50 మంది ఈ ఆందోళన కార్యక్రమాలకు గైర్హాజరయ్యారు. మరోవైపు మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనాన్ని ప్రశ్నిస్తూ అప్పుడే పార్టీలో నిలదీతలు మొదలయ్యాయి. ఒకవైపు బిజెపి ప్రభుత్వం దూకుడు.. ఇంకోవైపు పార్టీలో కుమ్ములాటలతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మమతా బెనర్జీ చేయి దాటి పోతోంది. ముమ్ముందు ఇంకా పార్టీ సంక్లిష్ట స్థితికి చేరుకునే అవకాశం ఉంది.

**అప్పట్లో వామపక్షాలపై ఉక్కు పాదం..**

ఒకప్పుడు వామపక్షాలను ఏ స్థాయిలో మమతా బెనర్జీ వెంటాడారో.. ఇప్పుడు అదే స్థాయిలో టార్గెట్ కాబోతోంది తృణమూల్ కాంగ్రెస్ పార్టీ. 37 సంవత్సరాల వామపక్షాల కోటను కూల్చారు మమతా బెనర్జీ. ఈ క్రమంలో ఆమె దూకుడు రాజకీయం అంతా ఇంతా కాదు. వామపక్షాల కోటను కూల్చే క్రమంలో ఆమె చూపిన శ్రద్ధ.. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ రూపంలో బాధిత పార్టీగా తృణమూల్ కాంగ్రెస్ మిగిలింది. ఎట్టి పరిస్థితుల్లో బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పూర్తిగా నిర్వీర్యం కావాలన్న ఆలోచనలో ఉంది బిజెపి. అందుకు అవసరమైన ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడుచుకోదు.

# జగన్ జైలుకు వెళ్తే..!?

ఆ పార్టీకి సమర్థవంతమైన నేత ఎవరు? పొలిటికల్ సర్కిల్స్లో దీనిపైనే ఆసక్తికర చర్చ. ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఏపీ డిప్యూటీ సీఎం కలిసినట్లు.. జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టమని కోరినట్టు.. అందుకు అమిత్ షా అంగీకరించకపోగా క్లాస్ పీకినట్లు.. ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వరరావు బయటపెట్టారు.. అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో చెప్పలేం కానీ.. జగన్మోహన్ రెడ్డి జైలు అనే మాట వినిపించింది. ఆయన జైలుకు వెళ్తే పార్టీని ఎవరు నడుపుతారు అనే ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నం అవుతోంది.

**అప్పట్లో 16 నెలల జైలు..**

కాంగ్రెస్ పార్టీతో విభేదించి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ హై కమాండ్ అవినీతి కేసులను తిరగదొడి జగన్మోహన్ రెడ్డిని 16 నెలల పాటు జైల్లో పెట్టింది. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ముఖ్యమంత్రి పదవిని కోరుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే అది కాంగ్రెస్ సిద్ధాంతానికి వ్యతిరేకమని.. ముఖ్యమంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదని తేల్చి చెప్పారు అప్పట్లో. దీంతో ఓదార్పు యాత్ర పేరుతో రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యుల పరామర్శకు బయలుదేరారు జగన్. కానీ జైల్లో పెట్టింది కాంగ్రెస్ పార్టీ. 16 నెలల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చింది జగన్. ఆ సమయంలో పార్టీకి అండగా నిలిచారు విజయమ్మ, ఆమె కుమార్తె షర్మిల. పార్టీకి నీడలా ఉంటూ కాపాడుకుంటూ వచ్చారు. అన్న కోసం పాదయాత్ర చేశారు షర్మిల. అయితే 2019లో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిద్దరూ ఇప్పుడు దూరమయ్యారు. జగన్మోహన్ రెడ్డి వారిని దూరం పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**భార్య భారతి దిక్కు..**

ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పై పాత కేసులు ఉన్నాయి. గత 14 సంవత్సరాలుగా ఆయన బెయిల్ పై ఉన్నారు. ఒకవేళ ఆయనపై పెట్టిన కేసులు మళ్లీ తెరపైకి వచ్చి జగన్మోహన్ రెడ్డి అరెస్టు జరిగితే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎవరు దిక్కు? అనే ప్రశ్న వినిపిస్తోంది. కచ్చితంగా ఆయన భార్య భారతి, కుమార్తెలు ఇద్దరు తమ భుజస్కందాలపై వేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కర్త,, కర్మ, క్రియా జగన్మోహన్ రెడ్డి అన్నట్టు ఉంటుంది పరిస్థితి. ఆయనను మించి వైసీపీలో చరిష్మ ఎవరికీ లేదు. పైగా కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. ఈ సమయంలో ఆ మూడు పార్టీల ఉమ్మడి అజెండాను తట్టుకోవడం కష్టం. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి జైలు పాలు అయితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకా వికలం కాక తప్పదు. అయితే జగన్మోహన్ రెడ్డి భార్య భారతి, ఇద్దరు పిల్లలు మాత్రం కొంత నష్టాన్ని భర్తీ చేసే అవకాశం ఉంది.

## రామగుండం..అగ్నిగుండం

### ఎండల తీవ్రతతో ప్రజల బెంబేలు

రామగుండం: రోహిణీ కార్తె ముందు రోళ్లు పగిలే ఎండలు కొట్టడం ప్రకృతి సహజ వైపరీత్యం. కానీ, ఈసారి కార్తెకు వారం రోజుల ముందు నుంచే ఎండలు ఉగ్రరూపం దాల్చడంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతం అగ్నిగుండంగా తయారైంది. ఈ నేపథ్యంలో గురువారం రామగుండంలో ఎండ తీవ్రత ప్రమాద స్థాయిలో ఉందని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ హెచ్చరిక జారీ చేసింది. ఈమేరకు పారిశ్రామిక ప్రాంతంలోని పలువురి మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపించడంతో హడలెత్తిపోయారు. మధ్యాహ్నం 12 గం.ల నుంచి 4 గం.ల వరకు ఎట్టి పరిస్థితిలోనూ బయటకు రావొద్దని హెచ్చరించింది. వీలైనంత వరకు ఇంటిలోనే ఉంటూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తాగాలని సూచిక జారీ చేసింది. ఐతే గత నాలుగు రోజులుగా రామగుండంలో ఊహించని స్థాయిలో ఎండలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతల భయానికి జనాలు ఇళ్ల నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. చుట్టూ వివిధ భారీ పరిశ్రమలు ఉండటంతో మిగతా ప్రాంతాల కంటే గోదావరిఖనిలో ఎండ దగడు ప్రమాద స్థాయిలో ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుతు పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# 'తూర్పు'లో వైసిపి ఫుల్ సైలెన్స్!

(మొదటి పేజీ తరువాయి)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు ఇచ్చాయి. అంతటి సెంటిమెంటు సొంతం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉన్నారు. ఒకరిద్దరు నాయకులు తప్ప మిగతావారు ఫుల్ సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు.

**పవన్ ప్రభావం అధికం..**

మొన్నటి ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ప్రభావం అధికంగా కనిపించింది తూర్పుగోదావరి జిల్లాలో. ఈ జిల్లా కాపు సామాజిక వర్గం అధికం. ఫలితాలను తారుమారు చేసే స్థితిలో కాపులు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు కాపులు అండగా నిలిచారు. ఆయన ఇచ్చిన పిలుపుతో కూటమికి ఏకపక్షంగా మద్దతు తెలిపారు. అందుకే ఏ నియోజకవర్గంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకోలేకపోయింది. గొప్ప విజయాన్ని అందుకుంది టిడిపి కూటమి. అయితే కాపుల అంచనాలకు అనుగుణంగా కూటమిపాలన సాగడం లేదు. తమ సామాజిక వర్గానికి పెద్దగా ప్రాధాన్యం లేదన్న ఆవేదన వారిలో ఉంది. అయితే దానిని క్యాష్ చేసుకోలేకపోతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. చాలామంది నేతలు కనీసం నియోజకవర్గాల ముఖం కూడా చూడడం లేదు.

**లెక్కలేనంత మంది నాయకులు..**

తూర్పుగోదావరి జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా మంది నాయకులు ఉన్నారు. తోట త్రిమూర్తులు, ముద్రగడ పద్మనాభం, వంగా గీత, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లాంటి చాలామంది నేతలు ఉన్నారు. కానీ అప్పుడప్పుడు మార్గాన్ని భరత్ వంటి వారు మాత్రమే సందడి చేస్తున్నారు. ఒక్క కాపు నాయకుడు



కూడా ముందుకు రావడం లేదు. పార్టీ జండా పట్టేందుకు కూడా ఏ నేత ముందుకు రావడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పవన్ ఉండగా మరోసారి ఛాన్స్ ఉండదన్న అభిప్రాయానికి ఎక్కువమంది నేతలు వచ్చారు. అందుకే నియోజకవర్గాలకు వచ్చేందుకు కూడా ఇష్టపడడం లేదు. ఇలానే కొనసాగితే తూర్పుగోదావరి జిల్లాలో మరోసారి కూటమి క్లీన్ స్వీప్ చేయడం ఖాయం.




# బిజెపిలో ఏం జరుగుతోంది!

(మొదటి పేజీ తరువాయి)

బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆపై పేరు మోసిన నేతలు ఉన్నారు. మంచి నెట్వర్క్ కూడా ఉంది. కానీ నేతల మధ్య విభేదాలు పార్టీకి భారీగా డామేజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**బండి సంజయ్ కు దక్కని అండ..**

ప్రస్తుతం తెలంగాణ బిజెపికి బండి సంజయ్ కుమారుడి వివాదం కుదిపేస్తోంది. అయితే ఈ విషయంలో బండి సంజయ్ కు అండగా నిలిచిన వారు బిజెపిలో లేకుండా పోతున్నారు.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఒక్కరే ముందుకు వచ్చి బండి సంజయ్ కు అండగా నిలిచారు. అందులో బండి సంజయ్ తప్పు ఏమి ఉందని ప్రశ్నించారు. అయితే కనీసం మీడియా ముందుకు వచ్చి నేతలు స్పందించడం లేదు. కానీ లోలోపల ఆనంద పడుతున్న వారు ఉన్నారు.. అయితే బండి సంజయ్ కుటుంబ వివాదం కావచ్చు. కానీ అదే సంజయ్ తెలంగాణలో బిజెపి కి ఊపు తెచ్చే నాయకుడు అన్న విషయాన్ని మాత్రం ఆ



పార్టీ నేతలు మరిచిపోయారు. బండి సంజయ్ నాయకత్వాన్ని ఇష్టం లేని చాలామంది బిజెపి నేతలు ఇప్పుడు సంబరాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**స్థానిక ఎన్నికల్లో దక్కని ఫలితం..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వెనుకబాటుకు నేతల మధ్య విభేదాలే కారణమని తెలుస్తోంది. పంచాయితీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి దక్కింది చాలా చిన్న విజయం. నేతలు సరిగ్గా పనిచేయకపోవడం వల్లే 2024 సార్వత్రిక ఎన్నికల ఊపు కొనసాగడం లేదని అర్థం అవుతోంది. మొన్న ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన తర్వాత కూడా పార్టీని బలోపేతం చేసే ప్రణాళిక ఏది బిజెపిలో కనిపించలేదు. మునుపటి ఉత్సాహం తగ్గింది పార్టీలో. ఇలా అయితే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ విజయం అనుమానమే.


**ప్రధాని పిలుపునిచ్చినా**

మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల తో పాటు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. ఒక విధంగా ఇవి సెమీఫైనల్స్ లాంటివి. కచ్చితంగా ఈ ఎన్నికల్లో సత్తా చాటితేనే తెలంగాణలో బిజెపి రేసులో నిలిచేది. ఏ మాత్రం వెనుకబడిన అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలు తప్పుతాయి. మరోవైపు రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. గులాబీ పార్టీ సైతం గ్రామీణ ప్రాంతాల్లో పట్టు పెంచుకునేందుకు ప్రయత్నం చేస్తుంది. కానీ ఆ స్థాయి దూకుడు బిజెపిలో కనిపించకపోవడం ఒక లోటు.

## హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు

### 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం

### టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి



అమరావతి: హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో వినిపించాలన్నారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికీ అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలని నేతలకు తెలిపారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడు ప్రారంభిద్దామన్నారు. మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా చర్చ జరగాలన్నారు. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. సమయపాలన పాటించాలని.. ప్రతి వక్తా తమకు కేటయించిన అంశంలో నిష్ణాతుడై సమయపాలన పాటిస్తూ విషయం సూటిగా చెప్పాలని ఆదేశించారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు.

## ఢిల్లీలో ఎండల తీవ్రత

### వడదెబ్బకు బెంగాల్ విద్యార్థి మృతి

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలను మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండ వేడి తట్టుకోలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వడదెబ్బ కారణంగా ప్రాణాలు సైతం పోతున్నాయి. ఢిల్లీలో ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ యువకుడు వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 24 ఏళ్ల ఓ విద్యార్థి ఢిల్లీలో చదువుకుంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం అతడు వడదెబ్బకు గురై కుప్పకూలాడు. స్థానికులు అతడిని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు బాధితుడి శరీర ఉష్ణోగ్రత 105 డిగ్రీల ఫారెన్ హీట్ ఉన్నట్లు గుర్తించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, డాక్టర్ల ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఎండాకాలం మొదలైన తర్వాత ఢిల్లీలో చోటుచేసుకున్న మొదటి వడదెబ్బ మరణం ఇదే కావటం గమనార్హం. ఈ విషయాన్ని వైద్యాధికారులు స్వయంగా వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మధ్యాహ్నం వేళ అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

హైదరాబాద్,మే21: పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

## జాతీయ రహదారిపై కంటెయినర్‌లో మంటలు

### మంటల ధాటికి 8 కొత్త కార్లు బుగ్గి

మెదక్,మే21: మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తూప్రాన్ సమీపంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్-44పై ప్రయాణిస్తున్న కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహారాష్ట్ర వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నఈ కంటైనర్ లారీ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీలో కొత్తగా తరలిస్తున్న ఎనిమిది మారుతీ కార్లు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించి కంటైనర్‌తో పాటు అన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు ఎగిసిపడటంతో జాతీయ రహదారిపై భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగారహదారిపై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భద్రతా చర్యల్లో భాగంగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయం. అయితే కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపం వల్లే ఈ మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## పుల్వామా ఉగ్రదాడి సూత్రధారి హతం

### ఆక్రమిత కాశ్మీర్‌లో దుండగుల చేతిలో హతం

న్యూఢిల్లీ,మే21: 2019 పుల్వామా ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న హమ్జా బుర్హాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమైనట్లు సమాచారం. ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో అతడు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు మరణించారు .పుల్వామా దాడికి పాకిస్థాన్‌కు చెందిన జైష్-ఎ-మహ్మద్ ఉగ్రసంస్థ బాధ్యత వహించింది. జైష్-ఎ-మహ్మద్ సంస్థకు అనుబంధంగా పని చేసిన హమ్జా బుర్హాన్ పుల్వామా దాడి ప్రణాళికలో కీలక పాత్ర పోషించాడని భారత దర్యాప్తు సంస్థలు అనుమానించాయి. తాజాగా అతడు గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హతమవడం సంచలనంగా మారింది . ఇటీవల పాకిస్థాన్‌లో భారత వ్యతిరేక ఉగ్రవాదులు వరుసగా గుర్తు తెలియని వ్యక్తుల దాడుల్లో హతమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. గతంలో పఠాన్‌కోట్, సంజ్వాన్, కాందహార్ హైజాక్ వంటి ఘటనలతో సంబంధం ఉన్న పలువురు ఉగ్రవాదులు కూడా ఇదే తరహాలో మృతి చెందారు. కాగా, హమ్జా బుర్హాన్ హత్య వెనుక ఎవరు ఉన్నారో కనిపెట్టేందుకు స్థానిక అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## నేడు ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ మ్యాచ్

### బ్లాక్‌లో టిక్కెట్ల దందా...దందాపై పోలీసుల ఆరా

హైదరాబాద్,మే21 :ఉప్పల్ స్టేడియం వేదికగా శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు భారీ డిమాండ్ నెలకొన్న నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం టికెట్ల బ్లాక్ మార్కెట్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. టికెట్ల అమ్మకాలు ప్రారంభమైన వెంటనే 'సోల్డ్ అవుట్' కావడంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఠాలు ముందుగానే భారీ సంఖ్యలో టికెట్లు కొనుగోలు చేసి, వాటిని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నా రనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో నిజమైన క్రికెట్ అభిమానులకు టికెట్లు దొరకకుండా పోతున్నాయని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ప్రత్యేకంగా జొమాటో డిస్ట్రిక్ యాప్స్ ద్వారా జరిగిన బుకింగ్‌లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టికెట్లను బ్లాక్ మార్కెట్‌కు మళ్లించారని అభిమానులు ఆరోపిస్తున్నారు. సాధారణ ధరలకు లభించాల్సిన టికెట్లు పలుమార్లు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, దీంతో నిజమైన అభిమానులు మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కోల్పోతున్నారని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై మల్కాజ్‌గిరి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. బ్లాక్ టికెట్ల విక్రయాలపై ఇప్పటివరకు 10 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు స్టేడియం పరిసర ప్రాంతాలు, ఆన్‌లైన్ ఎ÷-లాట్‌ఫార్మ్‌లు, సోషల్ మీడియాపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. టికెట్లను అక్రమంగా అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభిమానులు కూడా అధికారిక ప్లాట్‌ఫాంల ద్వారానే టికెట్లు కొనుగోలు చేయాలని, బ్లాక్ మార్కెట్‌కు ప్రోత్సాహం ఇవ్వొద్దని సూచించారు. ఐపీఎల్ మ్యాచ్‌లకు భారీ డిమాండ్ ఉండటంతో ప్రతి సీజన్‌లో బ్లాక్ టికెట్ల సమస్య తలెత్తుతోంది. ఉప్పల్‌లో రేపు జరిగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మ్యాచ్‌కు భారీ క్రేజ్ ఉండటంతో బ్లాక్ టికెట్ల దందా మరింత పెరిగిందని అభిమానులు చెబుతున్నారు.

## గుంటూరు జిల్లాలో అగ్నిప్రమాదం

గుంటూరు: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న ఓ స్క్రాప్ గోడౌన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గోడౌన్‌లో నిల్వ ఉంచిన పాత ఇనుప సామాన్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు మంటలకు ఆహుతి అయ్యాయి. మంటలు చెలరేగిన కొద్ది సేపటికే అవి షెడ్డు అంతటా వేగంగా వ్యాపించాయి. దీంతో భారీ అగ్నికీలలు ఎగిసిపడుతూ, దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మేసింది. ప్రమాద తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ౖ÷ర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమిక సమాచారం. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

4

శుక్రవారం
22-5-2026



# అధికారం ఎం అబల: పోక్సో నీడలో కేంద్ర మంత్రి తనయుడు!

**కేం**ద్ర సహాయ హోం మంత్రి, తెలంగాణ రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్‌గా పేరొందిన బండి సంజయ్ కుమార్ తనయుడు బండి భగీరథపై పోక్సో (ౡాజుూ) చట్టం కింద కేసు నమోదు కావడం ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయ యవనికపై పెను భూకంపాన్ని సృష్టించింది. అధికారం చేతిలో ఉంటే చట్టాలు చుట్టాలుగా మారిపోతాయనే నమ్మకం ఉన్న నేటి సమాజంలో, ఒక కేంద్ర మంత్రి కుమారుడి చుట్టూ ఈ తరహా న్యాయ, రాజకీయ వలయం అల్లుకోవడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ తీరుతెన్నులకు అద్దం పడుతోంది. చట్టం ముందు ఎవరైనా ఒకటేనా? లేక ఈ వ్యవహారం వెనుక అధీన రాజకీయాల చదరంగం ఉందా? అనే చర్చలు ఇప్పుడు కాకపుట్టిస్తున్నాయి. ఒకవేళ అతడు నిర్దోషి అయితే న్యాయం రక్షిస్తుంది, కానీ ఈ మొత్తం ఎపిసోడ్‌లో సాగుతున్న రాజకీయ హైడ్రామా మాత్రం సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది.

## కథ మలుపు తిరిగింది ఎక్కడ? మే 8 నుండి మే 16 వరకు అసలేం జరిగింది?

2026 మే 8వ తేదీన హైదరాబాద్‌లోని పెట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఒక తల్లి ధైర్యంగా అడుగుపెట్టి ఇచ్చిన ఫిర్యాదుతో ఈ సంచలన ఎపిసోడ్‌కు తెరలేచింది. ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు వింటే ఎవరికైనా ఒళ్ళు గగుర్పొడుస్తుంది. ఒక 17 సంవత్సరాల మైనర్ అమ్మాయికి, బండి భగీరథకు 2025 జూన్ నుండి పరిచయం ఏర్పడిందని, ఆపై పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆమె ఆరోపించింది. అంతటితో ఆగకుండా, అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు సదరు బాలికను లైంగికంగా తీవ్ర వేధింపులకు గురిచేశాడని, బలవంతంగా మద్యం తాగించడానికి ప్రయత్నించాడని ఆ తల్లి ఫిర్యాదులో ఘోరమైన ఆరోపణలు చేసింది.

ఈ విషాదభరిత బంధం జనవరి 7న ముగిసినప్పటికీ, మానసిక క్షోభ భరించలేక ఆ మైనర్ యువతి రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిందని పోలీసులు వెల్లడించిన వివరాలు ఈ కేసు తీవ్రతను కళ్ళకు కడుతున్నాయి. దీంతో సైబరాబాద్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్లు 74, 75 కింద మానభంగం, లైంగిక వేధింపుల నేరాలతో పాటు, అత్యంత కఠినమైన పోక్సో చట్టం సెక్షన్లు 11, 12 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి మేజిస్ట్రేట్ వాంగ్మూలం తర్వాత మరికొన్ని కఠినమైన సెక్షన్లను కూడా చేర్చారు. ఇది కేవలం ఇద్దరి మధ్య జరిగిన వ్యక్తిగత వ్యవహారం మాత్రమే కాదు, ఒక అబల జీవితంలో చోటుచేసుకున్న తీరని ద్రోహం అనే కోణంలో సమాజం దీన్ని చూస్తోంది.

## ఎనిమిది రోజుల హైడ్రామా.. పరారీ వెనుక దాగున్న రహస్యాలేంటి?

కేసు నమోదైన తర్వాత నిందితుడు బండి భగీరథ ప్రవర్తించిన తీరు అనేక అనుమానాలకు, ప్రశ్నలకు తావిచ్చింది. మే 13న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ, అతను స్పందించకుండా రెండు రోజుల గడువు కావాలంటూ తన న్యాయవాది ద్వారా లేఖ పంపడం గమనార్హం. కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసు దేశవ్యాప్తంగా ఫోకస్ అయ్యింది. దీంతో సైబరాబాద్ పోలీసులు ఏకంగా ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కరీంనగర్ నుండి దేశ రాజధాని ఢిల్లీ వరకు జల్లెడ పట్టారు. సీడీఆర్ (జఞ=), ఐపీ అడ్రస్‌లు, అధునాతన సర్వైలెన్స్ టెక్నాలజీలను ఉపయోగించి గాలింపు తీవ్రం చేశారు. లుకౌట్ సర్క్యులర్ (ౡాజ) కూడా జారీ అయింది. ఈ ఉత్కంఠ భరిత తరుణంలో తెలంగాణ హైకోర్టు మే 15న భగీరథకు భారీ షాక్ ఇచ్చింది. అరెస్టు నుండి తాత్కాలిక రక్షణ కల్పించాలన్న నిందితుడి అభ్యర్థనను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. బాధిత యువతి వాంగ్మూలాన్ని సమగ్రంగా పరిశీలించకుండా ఎటువంటి తాత్కాలిక ఉపశమన ఉత్తర్వులు ఇవ్వడం సాధ్యం కాదు అని జస్టిస్ టి. మాధవీదేవి స్పష్టం చేశారు. ఈ తీర్పుతో న్యాయవ్యవస్థ అధికారం ముందు తలవంచదని, బాధితుల పక్షానే నిలబడుతుందని మరోసారి రుజువైంది.

## అరెస్ట్ వర్సెస్ లొంగుబాటు: సోషల్ మీడియాలో అసలు నిజాల వేట:

మే 16 శనివారం రాత్రి ఈ కథలో అసలైన క్లైమాక్స్ చోటుచేసుకుంది. భగీరథను హైదరాబాద్ శివార్లలో వ్యూహాత్మకంగా పట్టుకున్నామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అధికారికంగా ప్రకటించారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగుబాటు కాదు, ముమ్మాటికీ అరెస్ట్ అని ఆయన స్పష్టం చేశారు. అయితే, దీనికి భిన్నంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సరికొత్త కథనాన్ని తెరపైకి తెచ్చారు. నా కుమారుడు చట్టాన్ని గౌరవించి, న్యాయవాది సమక్షంలో స్వచ్ఛందంగా పోలీసుల ముందుకు వెళ్ళాడు అని పేర్కొంటూ సోషల్ మీడియాలో సత్యమేవ జయతే అంటూ ఒక పోస్ట్ పెట్టారు. ఒకే సంఘటనపై పోలీసుల వర్షన్ ఒకలా, మంత్రి వర్షన్ మరోలా ఉండటం రాజకీయ నాటకీయతకు పరాకాష్టగా నిలిచింది. మంత్రి తన కుమారుడు పోలీసు స్టేషన్‌కు వెళ్తున్న తాలూకు వీడియోను విడుదల చేయడం నెటిజన్ల ఆగ్రహానికి కారణమైంది. ఎనిమిది రోజులు చట్టానికి దొరక్కుండా తిరిగి, ఇప్పుడు వీడియోలతో సానుభూతి పొందాలని చూస్తున్నారా? అని సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తాయి. పదవిలో ఉన్న ఒక బాధ్యతాయుతమైన వ్యక్తి చేసిన ఈ మీడియా మేనేజ్‌మెంట్ వ్యూహం సానుభూతిని తెచ్చిపెట్టకపోగా, రాజకీయంగా పెద్ద ఎదురుదెబ్బగా పరిణమించింది.

## అగ్నిగుండంలో బీజేపీ ఇమేజ్.. బండి సంజయ్‌కు తగిలిన రాజకీయ గాయం!

కరీంనగర్ ఎంపీగా, నిప్పులు చెరిగే ప్రసంగాలతో తెలంగాణ బీజేపీని పరుగులు పెట్టించిన బండి సంజయ్ కెరీర్‌లో ఇదొక చీకటి అధ్యాయంగా నిలిచిపోనుంది. ఒకప్పుడు ఇదే తెలంగాణ పోలీసుల లాఠీలకు ఎదురొడ్డి పోరాడిన ఆయన, నేడు తన కుమారుడి రక్షణ కోసం అదే పోలీసు యంత్రాంగంపై, మీడియాపై యుద్ధం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కాలం ఎంత వేగంగా మారిపోయిందో చెప్పడానికి ఈ ఘటనే ఉదాహరణ. మరోవైపు బండి సంజయ్ ఈ కేసును తీవ్రమైన రాజకీయ కుట్ర గా అభివర్ణిస్తున్నారు. భగీరథ తరఫున పోలీసులు కౌంటర్ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. సదరు అమ్మాయి కుటుంబం తమను ?5 కోట్లు డిమాండ్ చేసిందని, పెళ్ళికి నిరాకరించినందుకే ఈ తప్పుడు పోక్సో కేసు బనాయించారని వారు ఆరోపిస్తున్నారు. దీనితో పాటు ఈ వ్యవహారాన్ని శృతిమించి ప్రసారం చేస్తున్న 23 మీడియా ఛానళ్లపై పరువు నష్టం దావా వేసి కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు. చట్టపరంగా ఇది మంచి రక్షణ వ్యూహమే అయినప్పటికీ, సామాన్య ప్రజల్లో మాత్రం పలుకుబడిని ఉపయోగించి కేసును అణచివేయాలని చూస్తున్నారు అనే ప్రతికూల సందేశం వెళ్ళింది. నేరాల పట్ల జీరో టాలరెన్స్ అని చెప్పుకునే బీజేపీ జాతీయ ఇమేజ్‌కు ఈ ఘటన పెద్ద మచ్చగా మారింది. బీఆర్ఎస్ నేత కే. కవిత సైతం ప్రధానమంత్రి మోదీకి లేఖ రాస్తూ నిష్పక్షపాత విచారణ కోసం బండి సంజయ్‌ను తక్షణమే కేంద్ర కేబినెట్ నుండి తొలగించాలని డిమాండ్ చేయడంతో ఈ అంశం కాస్తా జాతీయ స్థాయి వివాదంగా మారింది.

## రేవంత్ రెడ్డి సర్కార్ వ్యూహం: నిజమైన న్యాయమా? రాజకీయ కక్షసాధింపా?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంలో అత్యంత చురుగ్గా, దూకుడుగా వ్యవహరించారు. తప్పు చేసిన కుమారుడిని దాచిపెడితే తండ్రి కూడా చట్టప్రకారం నేరస్థుడే అవుతాడు. వెంటనే అతడిని పోలీసులకు అప్పగించండిఅంటూ బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. అయితే ఇక్కడే విపక్షాలు, విమర్శకులు కొన్ని సూటి ప్రశ్నలు సంధిస్తున్నారు. పోక్సో లాంటి సున్నితమైన కేసు నమోదైన వెంటనే నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? ఎనిమిది రోజుల పాటు ఒక కేంద్ర మంత్రి కుమారుడు స్వేచ్ఛగా ఎలా తిరగగలిగాడు? అని ప్రశ్నిస్తున్నారు. దీనికి ప్రభుత్వం సమాధానమిస్తూ రాజకీయ కక్షసాధింపు (ఎవఅఎమ్మ్ ౹ాశీశ్రీఖఅఎం) చేస్తున్నారనే అపవాదు రాకుండా ఉండేందుకే పక్కా ఆధారాల కోసం వేచి చూశాం అని సమర్థించుకుంది. రేవంత్ రెడ్డి సైతం కుమారుడు తప్పు చేస్తే తండ్రిని అరెస్ట్ చేయలేం కదా అని వ్యాఖ్యానించడం విశేషం. ఏదేమైనా, నిందితుడికి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం, కేసు దర్యాప్తును ప్రత్యేక బృందానికి (ౕాఴ) అప్పగించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తాము చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామనే సంకేతాన్ని ప్రజల్లోకి బలంగా పంపగలిగింది.

## త్రిముఖ రాజకీయ వలయంలో నలిగిపోతున్న 'న్యాయం'

ఈ కేసు ప్రస్తుతం తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీల మధ్య ఒక పెద్ద రాజకీయ ఆయుధంగా మారింది. బీజేపీ– ఈ కేసును పొలిటికల్ ట్రాప్ అని కొట్టిపారేస్తున్నప్పటికీ, సొంత పార్టీలోనే నైతిక సంక్షోభం నెలకుంది. పోక్సో కేసులో ఉన్న నిందితుడిని బహిరంగంగా ఎలా సమర్థించాలనే డైలమాలో నేతలు ఉన్నారు. కాంగ్రెస్ –ఈ అవకాశాన్ని వాడుకుని బీజేపీ నైతికతను నిలదీస్తూ, మహిళా భద్రతపై తమకున్న నిబద్ధతను చాటుకుంటోంది. బీఆర్ఎస్– గతంలో బండి సంజయ్ తమ పార్టీ నేతలపై చేసిన విమర్శలను గుర్తు చేస్తూ, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు అంటూ ముక్కోణపు దాడికి దిగింది. ఒక మైనర్ బాలిక వేదన ఇప్పుడు పార్టీల లాభనష్టాల లెక్కల్లో నలిగిపోతోంది.

## పీఠాల పవర్ కంటే బాధితురాలి కన్నీటికే విలువ ఉండాలి!

భారత రాజకీయ యవనికపై శతాబ్దాలుగా సాగుతున్న పోరాటాల్లో అధికారం ఎంతగా అడ్డుపడినా న్యాయం ఎప్పటికైనా తన దారిని తాను వెతుక్కుంటుంది. బండి సంజయ్ కేంద్ర హోం శాఖలో కీలక పదవిలో ఉండవచ్చు గాక కానీ, భారత రాజ్యాంగం ముందు మంత్రి పుత్రుడైనా, ఒక సామాన్య కూలీ బిడ్డయినా సమానమే అని నిరూపించడమే పోక్సో చట్టం యొక్క అసలు ఆశయం. ఈ కేసు ఇప్పుడు న్యాయస్థానం పరిధిలోకి వెళ్ళింది. అక్కడ జరిగే లోతైన విచారణ, సమర్పించే సాక్ష్యాధారాలే నిజా నిజాలను తేలుస్తాయి. రాజకీయ నాయకులు, మీడియా హంగామాలు పక్కనబెట్టి కోర్టును తన పనిని నిష్పక్షపాతంగా చేయనివ్వాలి. ఈ రాజకీయ కురుక్షేత్రంలో, ఆరోపణల హోరులో ఆ 17 ఏళ్ళ మైనర్ బాలిక జీవితం, ఆమె మానసిక వేదన మరుగున పడిపోకూడదు. ఆ బాలికకు దక్కే పక్కా న్యాయమే ఈ వ్యవస్థ సాధించే అసలైన విజయం!

---

# మాయమవుతున్న లాలిపాట... మౌనమవుతున్న అమ్మ మనసు



**రాత్రి చాలా అయింది. నిశ్శబ్దం అలుముకుంది. ఇల్లంతా హాయిగా నిద్రపోయింది. కానీ ఒక్క అమ్మ మాత్రమే మేలుకుని ఉంది. వొళ్ళో పడుకున్న బిడ్డ తలను మెల్లగా నిమురుతూ "ఓ పాపా లాలి... లాలి లాలి లాలి..." అని పాడుతూ ఉంటుంది. ఆ స్వల్ప స్వరంలో మాటలు తక్కువ, అర్థం అపారం. ఆ లాలిపాటలో ఒక అమ్మ తన యావత్తు జీవితాన్ని కుమ్మరిస్తుంది. ఆ బిడ్డకు అది వినపడుతుంది, అర్థమవుతుందా? అది తర్వాత మాట. కానీ ఆ పాట ఒకసారి గుండెలో చేరిందంటే, దశాబ్దాల తర్వాత కూడా మేల్కొంటుంది. అదే తల్లి ప్రేమ యొక్క అద్భుతమైన శక్తి. మనం పెరిగి పెద్దవుతాం.**

చదువులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు, పిల్లలు జీవితం వేగంగా పరుగెత్తుతుంది. ఆ పరుగులో మనం చాలా గొప్ప గొప్ప విషయాలను గెలుచుకుంటాం. కానీ మనం వదిలేసే విషయాలలో ముఖ్యమైనవి ఏమిటో తెలుసా? అమ్మ చేతి వంట వాసన, నాన్న మూలుగు నవ్వు, రాత్రిపూట వినిపించే లాలిపాట. ఈ సూక్ష్మమైన అనుభవాలు అప్పుడు మనకు విలువైనవిగా అనిపించవు. అవి గాల్లో కలిసిపోతాయి. కానీ ఒకనాడు, అర్థరాత్రి, ఒంటరిగా కూర్చున్నప్పుడు ఆ పాట వినపడుతుంది. అప్పుడు గుండె తడిపోతుంది. అమ్మ ప్రేమ అర్థమయ్యేటప్పటికి, ఆమె నిద్రపోయే వయసు వచ్చేస్తుంది ఇది మన తరానికి తెలియని విషాదం. మన జీవితంలో అనేక సంబంధాలు ఉంటాయి. స్నేహితులు, ప్రేమలు, వ్యాపారభాగస్వాములు. కానీ తల్లిదండ్రులు ఒక అనన్య సంబంధం. ఆ సంబంధానికి ఏ ఒప్పందమూ లేదు, ఏ షరతూ లేదు. నాన్న తెల్లవారుజామున లేచి పని చేయడం బిడ్డ మంచి భవిష్యత్తు కోసమే. అమ్మ తన నిద్రను పోగొట్టుకోవడం బిడ్డ హాయిగా నిద్రపోవాలని. ఈ త్యాగాలు అప్పుడు మనకు కనపడవు. ఎందుకు? ఎందుకంటే, మనం ఆ ప్రేమను తీసుకోవడానికి అలవాటుపడిపోతాం గాలిని తీసుకున్నట్టు, నీటిని తాగినట్టు. ఉన్నప్పుడు విలువ తెలీని వాటిలో తల్లిదండ్రుల ప్రేమ ముందు వరుసలో ఉంటుంది. పసితనంలో మనం ఒంటరిగా నడవలేం, మాట్లాడలేం, తినలేం అన్నీ వాళ్ళే చేస్తారు. కానీ ఆ సమయంలో మనకు తెలివి ఉండదు, కృతజ్ఞత చెప్పే వయసు ఉండదు. కొంచెం పెద్దయిన తర్వాత తెలివి వస్తుంది, కానీ అహంకారం కూడా వస్తుంది. నా జీవితం నాది అని అనిపిస్తుంది. ఆ దశలో అమ్మ సలహా పాత చింతకాయ పచ్చడి అనిపిస్తుంది. నాన్న మాటలు పాత తరం ఆలోచనలు అనిపిస్తాయి. మనం దూరమవుతాం శరీరంతో కాదు, మనసుతో. ఆ దూరమే మన జీవితంలో అతిపెద్ద పొరపాటు. ఒక మనిషి తన నలభై ఏళ్ళ వయసులో తల్లి ఆసుపత్రి మంచంపై ఉన్నప్పుడు గ్లాసుతో నీళ్ళు ఇస్తాడు. అమ్మ వణికే చేత్తో ఆ గ్లాసు అందుకుంటుంది. అప్పుడు అతనికి గుర్తొస్తుంది తను పసిగుడ్డుగా ఉన్నప్పుడు, ఆమె రాత్రంతా మేల్కొని నీళ్ళు పట్టిందని. ఆ క్షణంలో కళ్ళు చెమరుస్తాయి. అర్థమవుతుంది కానీ చాలా ఆలస్యంగా. ఈ ఆలస్యం మన తరం యొక్క అత్యంత విషాదకరమైన సత్యం. నేటి సమాజంలో ఒక వింత ధోరణి ఉంది. పిల్లలను పెంచడానికి ఎన్ని పుస్తకాలు చదివినా, తల్లిదండ్రులను అర్థం చేసుకోవడానికి ఏ పుస్తకమూ చదవం. పిల్లలు ఏడిస్తే ఏం కావాలి? అని అడుగుతాం. తల్లి మెల్లగా నిద్రపోతుంటే, సరిగ్గా తింటున్నావా? అని అడగం. ఈ ఉదాసీనత మన తప్పు కాదు, పెంపకంలో మనకు ఆ అలవాటే నేర్పించబడలేదు. కానీ ఇప్పటికైనా నేర్చుకోవచ్చు అది ఎప్పుడూ ఆలస్యం కాదు. చిన్నప్పుడు మనం దెబ్బ తగిలితే ఏడ్చేవాళ్లం, అప్పుడు అమ్మ మనల్ని గుండెలకు హత్తుకుని ఓదార్చేది. ఇప్పుడు మనకు మానసిక ఒత్తిడి ఎదురైనప్పుడు, ఆ ఊరట కోసం ఎక్కడెక్కడో వెతుకుతాం. కానీ అమ్మ పక్కన కూర్చుని, ఆమె ఒడిలో తలపెడితే దొరికే ప్రశాంతత ఈ ప్రపంచంలో మరెక్కడా దొరకదు. ఆ స్పర్శ సర్వ రోగ నివారిణి. "ఓ పాపా లాలి" అనే మాటలు చిన్నవిగా కనిపించవచ్చు. కానీ ఆ మూడు మాటల్లో ఒక తల్లి యావత్తు ఆత్మ ఉంది. ఆ లాలిపాటలో అమ్మ తన స్వప్నాలను పక్కన పెట్టి బిడ్డ కలలకు రక్షణగా నిలబడుతుంది. తెలుగు సంస్కృతిలో లాలిపాటకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అది కేవలం నిద్రపుచ్చే పాట మాత్రమే కాదు అది ఒక అమ్మ తన బిడ్డతో చేసే మొదటి సంభాషణ, మొదటి ప్రేమ ఒప్పందం. నువ్వు నిద్రపో, నేను మేల్కొని ఉంటాను అదీ ఆ పాట అర్థం. నాన్న విషయంలో కూడా అంతే. నాన్న తన ప్రేమను మాటల్లో చెప్పడు చెమటతో చెప్తాడు. ఉదయం నాలుగు గంటలకు లేచి పొలానికో, ఫ్యాక్టరీకో, ఆఫీసుకో వెళ్ళే నాన్న ఆ అడుగులు బిడ్డ చదువు కోసమే పడతాయి. ఆ నిశ్శబ్ద త్యాగం అప్పుడు మనకు అర్థమవదు. కానీ మనం ఒకనాడు తండ్రి అయినప్పుడు అర్థమవుతుంది. అప్పుడు మన నాన్న మహానుభావుడు అనిపిస్తుంది. ఆ ఘడియ చాలా పవిత్రమైనది. నాన్న ప్రేమ చెమటలో ఉంటుంది, అమ్మ ప్రేమ కన్నీళ్ళలో ఉంటుంది రెండూ బిడ్డ చదవలేడు, పెద్దయ్యాకే అర్థమవుతాయి.

మనం విజయం సాధించినప్పుడు లోకమంతా చప్పట్లు కొడుతుంది, కానీ మనం ఓడిపోయి నీరసించిపోయినప్పుడు, పర్వాలేదురా చూసుకోవచ్చు అని వెన్నుతట్టే ధైర్యం కేవలం నాన్నకు మాత్రమే సాధ్యం. ఆయన కఠినంగా కనిపిస్తాడేమో కానీ, లోపల బిడ్డల పట్ల ఉండే అనురాగం హిమాలయమంత పెద్దది. నేడు మన జీవితాలు డిజిటల్ వేగంతో పరుగెత్తుతున్నాయి. ఫోన్‌లో వందల మంది మిత్రులు ఉన్నారు, కానీ పక్క గదిలో అమ్మతో రోజుకు పది నిమిషాలు కూడా మాట్లాడడం లేదు. వాట్సాప్‌లో స్టేటస్ పెట్టే సమయం ఉంది, కానీ నాన్న ఆరోగ్యం ఎలా ఉందో అడిగే తీరిక లేదు. ఇది ఈ తరం యొక్క నిజమైన సంక్షోభం. సాంకేతికత మనకు చాలా ఇచ్చింది, కానీ మానవీయ సంబంధాల లోతును తగ్గించింది. తల్లిదండ్రులు ఒంటరిగా కూర్చుని రేడియో వింటుంటే, పిల్లలు ఎర్‌ఫోన్‌లు పెట్టుకుని లోకంలో ఉంటున్నారు. ఈ దృశ్యం ఈ కాలంలో ఎన్ని ఇళ్ళలో ఉందో లెక్కకు అందడం లేదు. మనల్ని పెంచేందుకు తల్లిదండ్రులు ఎన్ని కలలను వదులుకున్నారో మనకు తెలుసా? అమ్మ పాడాలనుకున్నది, కానీ పాడలేదు ఇంటి బాధ్యత ముందు వచ్చింది. నాన్న చదవాలనుకున్నాడు, కానీ చదవలేదు కుటుంబం పోషించడమే అతని విద్యాలయమైంది. వారి అసంపూర్ణ కలలే మన పూర్ణమైన జీవితానికి పునాది. ఈ సత్యాన్ని మనం అర్థం చేసుకున్న రోజు, జీవితం పట్ల మన దృక్కోణమే మారిపోతుంది. నేటి యాంత్రిక జీవనంలో మనం గడియారంతో పాటు పరుగులు తీస్తున్నాం. డబ్బు సంపాదనలో పడిపోయి, అసలైన ఆత్మీయతలను కోల్పోతున్నాం. సంపాదన రేపు కూడా ఉంటుంది, కానీ ముసలితనంలో తోడు కోరుకునే తల్లిదండ్రుల కాలం తిరిగి రాదు. వారి కళ్ళలో కనిపించే శూన్యం, మన బిజీ జీవితాల వల్ల ఏర్పడినదే.

ఈ వ్యాసం చదువుతున్న మీకు ఒక్క విన్నపం ఈ రోజే, ఇప్పుడే అమ్మకు ఫోన్ చేయండి. ఏం చేస్తున్నావమ్మా? అని అడగండి. నాన్నతో ఒక్క గంట కూర్చుని మాట్లాడండి. వారి పాత కబుర్లు వినండి అందులో మీ జీవిత పాఠాలు దాగి ఉంటాయి. వారి చేతులు పట్టుకోండి ఆ స్పర్శలో వందల రాత్రుల మేల్కోలు ఉంటాయి. ఈ చిన్న చర్యలు వారికి ఇచ్చే ఆనందం, మీకు ఇచ్చే శాంతి అది ఏ ఐశ్వర్యానికీ సాటి రాదు. జీవితంలో చాలా విషయాలు రెండోసారి అవకాశం ఇస్తాయి. కానీ తల్లిదండ్రులు ఇచ్చే అవకాశం ఒక్కసారే వస్తుంది. వారు ఉన్నప్పుడు వారిని ప్రేమించండి, వారితో సమయం గడపండి, వారి మాటలు వినండి. ఎందుకంటే, వాళ్ళు వెళ్ళిపోయాక ఆ లాలిపాట గుర్తొస్తుంది, కానీ పాడే అమ్మ ఉండదు. ఆ నిశ్శబ్దం భరించడం చాలా కష్టం. అందుకే, "ఓ పాపా లాలి" అనే పాట వినపించినప్పుడు ఆగండి. కళ్ళు మూసుకోండి. ఆ పాటలో ఒక అమ్మ ప్రాణం ఉంది, ఒక నాన్న శ్రమ ఉంది, మీ మొత్తం బాల్యం ఉంది. ఆ ప్రేమను అర్థం చేసుకోవడానికి ఇంకా ఆలస్యం కాలేదు. అర్థం చేసుకున్న రోజు మీ జీవితం ధన్యమవుతుంది. మన తల్లిదండ్రులకు మనం ఇవ్వగలిగిన అతిపెద్ద కానుక మన సమయం, వారి పట్ల మనకున్న ఆదరణ మాత్రమే. అప్పుడే ఆ లాలిపాటకు నిజమైన సార్థకత లభిస్తుంది.



డా .సూర్యదేవర రామకృష్ణ,
9490754169

# ఉనికి కోసమే ఎమ్మెల్యే పాకులాట.. త్వరలో అధికారుల తిరుగుబాటు!

## తొంభై% అభివృద్ధి జరిగిందన్నవి కేవలం ప్రగల్భాలే

## అదే నిజమైతే చెరబండరాజునగర్ శ్మశానవాటిక ఎందుకు బాగుపడలేదు?

## పర్యటనల పేరుతో అధికారుల వేధింపు..ఇది మంచి సంప్రదాయం కాదు

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ఆగ్రహం

**బాలానగర్, మే 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో 90% అభివృద్ధి పూర్తయిందంటూ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని, కేవలం ప్రజల్లో తన ఉనికిని కాపాడుకునేందుకే ఆయన ఆరాటపడుతున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పర్యటనల పేరుతో ఎమ్మెల్యే అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియా కి విడుదల చేసిన ఓ ప్రకటన లో మాట్లాడుతూ ఎమ్మెల్యే తీరును, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఘాటుగా విమర్శించారు.

**అభివృద్ధి జరిగితే.. శ్మశానం ఎందుకు మారలేదు?**

నియోజకవర్గంలో 90% అభివృద్ధి జరిగిపోయిందని, ఇంకా పది శాతం మాత్రమే మిగిలి ఉందని ఎమ్మెల్యే కృష్ణారావు ప్రతినిత్యం మైకుల ముందు భాషణాలు ఇస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారు. మరి ఆయన చెప్పే ఆ 90 శాతం అభివృద్ధి చెరబండరాజునగర్ శ్మశాన వాటికలో ఎందుకు జరగలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని యుగంధర్ రెడ్డి నిలదీశారు. అభివృద్ధికి నోచుకోని ఆ శ్మశానవాటిక గురించి ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, బాలానగర్ మాజీ కార్పొరేటర్ మాట్లాడటం అత్యంత హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్నాళ్లు అధికారంలో ఉండి చేసిందేమీ లేదని, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం వీధుల వెంట పర్యటిస్తూ డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.



**నివురుగప్పిన నిప్పులా యంత్రాంగం**

నియోజకవర్గంలో అంతా అభివృద్ధి జరిగిపోయిందని స్వయంగా చెబుతున్న ఎమ్మెల్యే మళ్లీ పర్యటనల పేరుతో అధికారులను ఎందుకు వెంట తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని యుగంధర్ రెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే కృష్ణారావు వ్యవహార శైలి పట్ల అధికారులు ఇప్పటికే తీవ్ర విసుగు చెందారు. కేవలం తన రాజకీయ మనుగడ కోసం వారిని వాడుకోవడం మంచి సంప్రదాయం కాదు. అధికార యంత్రాంగం అంతా ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉంది. ఎమ్మెల్యే వేధింపులు భరించలేక వారు ఏ క్షణంలోనైనా ఆయనపైకి తిరగబడే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఆ తిరుగుబాటు త్వరలోనే జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

**కాంగ్రెస్ హయాంలోనే కోట్లాది రూపాయలతో పనులు**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే నిజమైన అభివృద్ధి జరుగుతోందని యుగంధర్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు కేటాయించి, కూకట్‌పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతోందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. పనికిమాలిన పర్యటనలు మాని, ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలని ఆయన హితవు పలికారు.



## ఫతేనగర్ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులు పరిశీలన

### పనులు వేగంగా పూర్తి చేయాలి: మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, మే 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభనా కాలనీ రోడ్ నెంబర్ 5 లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ పనులను గురువారం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. గతంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చేతుల మీదుగా ఈ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన జరిగింది. ప్రజలకు కలుషితం లేని తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారని సతీష్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, శోభనా కాలనీ వాసులకు మంచినీరు, కలుషిత నీరు వస్తుందని స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చినందున వారి సమస్యని తీర్చడమే మా లక్ష్యమని అన్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం లోపు పనులు పూర్తయితే కాలనీవాసులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఫతేనగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని పండాల సతీష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు రంగ, సుబ్రమణ్యం నాయుడు, కొండల్, సాయి నాథ్ గౌడ్, రాజేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచన



**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ప్రధానంగా రెయిన్బో విస్టా వద్ద నిర్మితమవుతున్న ఎస్. టి. పి ప్లాంట్ పనులను పరిశీలించారు. దాదాపు పూర్తి కావస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో వందల కోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఫతేనగర్, కూకట్ పల్లి, బాలాజీనగర్ కెపిహెచ్బి, ప్రాంతాల్లో ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణ పనులు చేపట్టామని, ఇప్పటికే కొన్ని పూర్తయి అందుబాటులోకి వచ్చాయని, అతి త్వరలోనే మిగతావి కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. అలాగే ఆంజనేయ నగర్ చౌరస్తా అభివృద్ధి కొరకు నిధులు మంజూరైన విషయం గుర్తు చేసి, అధికారులకు త్వరగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆ ప్రాంతాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, మొదలుగు అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## అగ్నిప్రమాదంలో వరిపొలం దగ్ధం

### పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు వినతి

పెద్దపల్లి,మే:కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేటలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన పుల్లూరి సాగర్ కు చెందిన 1.20 గుంటల వరి పొలం మంటల్లో కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపాడు. సాగర్ కు గ్రామ శివారులో ఎకరా 20గుంటల వరి పొలం ఉంది. హార్వెస్టర్లు రాక పొలం కోయలేదు. గురువారం ఉదయం ఓ గ్రామానికి చెందిన హార్వెస్టర్ పొలం కోయడానికి రాగా అప్పటికే మంటల్లో కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్షా యాభైవేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. గ్రామ శివారులో మిట్ట మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యకాలుకు నిప్పంటించడంతో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, తాటిచెట్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. రూ.లక్షల్లో ఆస్థినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. గ్రామస్తుల్గ ÷ర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. ఫైర్ ఇంజన్ వచ్చే సరికి పొలం మొత్తం మంటల్లో బూడిదైంది. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


## కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్యుడి నడ్డి విరుగుతుంది

### కార్పోరేట్ శక్తులకు కోట్ల రూపాయల ప్రజాధనం ధారాదత్తం చేస్తూ ప్రజలపై భారం మోపుతున్న మోడీ

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిందని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై గాంధీ భవన్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విలేకరుల సమావేశంలో విమర్శించారు. యూపీఏ హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారాలు వేయలేదని గుర్తుచేశారు. ముడి చమురు ధరలు తగ్గిన కేంద్రం ఎక్సైజ్, సుంకాలు సెస్సుల పేరుతో ప్రజలను దోచుకుంటోందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ ' డబులింజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలలో పాలన అద్భుతం, అమోఘం యావత్ దేశ అభివృద్ధి వికసిత్ భారత్ వైపు దూసు కెళ్తుంది. రాష్ట్రాల పాలనలో అన్ని రంగాల్లో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని ' ఊదరగొట్టిన ప్రసంగాలకు, మీడియా కల్పించిన విస్తృత ప్రచారం చూసి ప్రజలు నిజంగానే నమ్మారనిపిస్తోంది. ఆయా రాష్ట్రాలలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయని బీజేపీ పాలిత రాష్ట్రాలలో, కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయగంలో నడుస్తుందని మోడీ భజనపరులు కీర్తిస్తున్నారు అని అన్నారు. ఇదంతా చూసి ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే దేశమంతటా తిరుగుతూ దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది ప్రజలు దేశ భక్తిని చాటుకోవాలంటూ ఉచిత పొదుపు సూత్రాలను వల్లెవేస్తూ, ప్రజలు దుబారా ఖర్చును తగ్గించుకోవాలని కర్తవ్య బోధన చేసారని అని అన్నారు. దేశ ఆర్థిక క్లిష్ట పరిస్థితుల నుంచి గట్టెక్కించే తన కర్తవ్యాన్ని, తన దుబారా ఖర్చులను తగ్గించుకోవడం మర్చిపోయి ఈ ఆర్థిక సంక్షోభ భారాన్ని దేశభక్తితో సామాన్య ప్రజలు భరించాలని చేతులు దులుపుకోవడం తన పన్నెండేండ్ల పాలన పతనావస్థ స్థితికి చేరిందని చెప్తున్నట్లే. ఇప్పటికే రూపాయి విలువ రికార్డు స్థాయిలో డాలర్ ఏ రూ. 96.90 వారం నుంచి బ్రేక్ లేకుండా పడుతున్న రూపాయి దిగజారి వందకు చేరువలో పతనా స్థితికి వెళ్తంది. డాలర్ తో పోటీపడి ప్రపంచ ఆర్థిక రంగంలో అగ్రగామి దేశంగా ఎలా నిలుస్తుంది? 500 ట్రిలియన్ డాలర్లకు ఎప్పుడు చేరువవుతుంది? మనది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటూ విదేశాల్లో మోదీ గప్పాలు కొడుతూ తన అసమర్థతను ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు.

## జొన్నల కొనుగోలు పరిమితి పెంచాలని రైతుల ధర్నా



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలో గురువారం బాన్సువాడ-పిట్లం రహదారిపై ప్రభుత్వం జొన్నలకు పరిమితి లేకుండా కొనాలని జొన్న రైతులు ధర్నా నిర్వహించారు.జై జవాన్,జై కిసాన్ అనే నినాదాలు చేశారు.ఎకరాకు10 క్వింటాళ్ల కొంటామని తెచ్చిన జీవోను రద్దు చేయాలని,జిల్లా కలెక్టర్,ఆర్డీఓ,ఎమ్మార్వో వచ్చి తమ సమస్యను పరిష్కరించాలని,ప్రభుత్వం ఎకరాకు జొన్న కొనుగోలు 10 క్వింటాల నుంచి 20 క్వింటాలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ,రైతులు ప్లాకార్డులు పట్టుకుని ధర్నా చేశారు.విషయం తెలుసుకున్న పిట్లం ఎస్సై ఆంజనేయులు అక్కడికి చేసుకొని ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడి ధర్నాను విరివింపజేశారు.పిట్లం మండల తహసిల్దార్ మహేందర్ ధర్నా చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి ఈ దృష్టిని పై అధికారుల వద్దకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం జొన్న రైతులు ఎకరానికి10 క్వింటాలు కొంటామన్న జీవోను తొలగించలని,20 క్వింటాలు కొనే విధంగా చూడాలని పిట్లం మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరారం గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు,గ్రామ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వసరి రమేష్,రాజి రెడ్డి,రవీందర్ నాయక్,రవి,గోవింద్,సంజీవరెడ్డి, మాద అంజి,రాంపూర్ (కలన్),గౌరారం,గౌరారం తాండ జొన్న రైతులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**గ్రామ అభివృద్ధికి, భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణకు ప్రతి కుటుంబం సహకరించాలని గ్రామపంచాయతీ కోరుతోంది.”**

**పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పర్వేద గ్రామ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఇంటి ముందు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామపంచాయతీ పాలక వర్గం విజ్ఞప్తి చేస్తోంది. ఇంటి వద్ద నిల్వ ఉండే అండర్ డ్రైనేజ్ మరియు వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు గ్రామంలో నీటి సమస్య తగ్గే అవకాశం ఉంటుంది. పరిశుభ్రమైన గ్రామం -- ఆరోగ్యకరమైన గ్రామం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇంకుడు గుంతలు తవ్వించుకోవాలనుకునే వారు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ భరిస్తారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి, భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణకు ప్రతి కుటుంబం సహకరించాలని గ్రామపంచాయతీ కోరుతోంది.”


## చింతపల్లిలో విషాదం

**నీట మునిగి హైదరాబాద్ విద్యార్థి గల్లంతు**



**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకుల్లో ఒకరు, నీటికుంటలో మునిగి గల్లంతైన విషాద సంఘటన, గురువారం సాయంత్రం చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని మూసారాంబాగ్‌కు చెందిన సయ్యద్ బుఖారీ సఫాన్ (17) అనే విద్యార్థి, తన స్నేహితులతో కలిసి చింతపల్లి మండల పరిధిలోని, కిష్టరాయనిపల్లి గ్రామ శివార్లలో ఉన్న ఒక నీటికుంట వద్దకు ఈత కొట్టడానికి వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సఫాన్ నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే చింతపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ రాంమూర్తి, తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన విద్యార్థి మృతదేహం కోసం స్థానికులు, ఈతగాళ్ల సహాయంతో తీవ్రంగా గాలిస్తున్నారు. చీకటి పడటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం ఏర్పడినప్పటికీ, మృతదేహాన్ని వెలికితీసేందుకు గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. యువకుడి గల్లంతుతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు.

## మైలర్ దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు అక్కెం రాఘు యాదవ్






**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బీఆర్ఎస్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షుడు అక్కెం రాఘు యాదవ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసు పత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతు లపై అక్కడి వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి డాక్టర్‌తో కలిసి వివిధ విభాగాలను పరిశీలించిన రాఘు యాదవ్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందిం చడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మైసిరెడ్డి, నరేష్ యాదవ్, సుగుణమ్మ, పవన్, నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.......

## రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలు మరువలేనివి

**ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది రాజీవ్ గాంధీనే**

**పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుంది**

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**





**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్):** దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కూకట్ పల్లి నియోజకవర్గంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కెపిహెచ్బి కాలనీ మలేషియా టౌన్షిప్ సర్కిల్లోను, బాలానగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలో ముందుగా సంస్కరణల రంగంలో, ఐటి సెక్టార్లో విప్లవాత్మక మార్పులు చేపట్టింది రాజీవ్ గాంధీ అని అన్నారు. నాడు ఆయన చేపట్టిన సంస్కరణల కారణంగానే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కాంగ్రెస్ పాలన కొనసాగేదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వ ఏర్పడుతుందన్నారు. ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని రమేష్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి సాంకేతికతే పునాది అని నమ్మిన విజనరీ లీడర్.. భారతరత్న రాజీవ్ గాంధీ

**రాజీవ్ కలలుగన్న ఆధునిక, సాంకేతిక, సశక్త భారత నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, మే 21 (క్రైమ్ మిర్రర్) :** భారతరత్న, స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా కేపిహెచ్బి కాలనీ రాజీవ్ సర్కిల్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆధునిక భారత సంస్కరణల సృష్టికర్త, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ప్రపంచం ముంగిట నేడు అగ్రగామిగా దేశం ఉందంటే నాడు విద్య, సాంకేతికత, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి మూల స్తంభాలు. ఐటీ రంగానికి పితామహుడుగా, టెలికమ్యూనికేషన్ విప్లవానికి ఆద్యుడుగా, దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడిగా రాజీవ్ గాంధీ ది ఎన్నటికీ చెరగని ముద్ర. గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కీలక సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ పాలన ఆచరణీయం. కేంద్రంలో ఉన్న బిజెపి యన్ డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరచి సంక్షోభంలో నెడుతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది. రాజీవ్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగిస్తాం. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీనీ గెలిపించుకుంటాం కాంగ్రెస్ పార్టీ ద్వారా శక్తి వంచన లేకుండా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకొని వస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో బీజేపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్లు గోపిశెట్టి రాఘవేందర్, గంధం రాజు, డివిజన్ ల అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఫణింద్ర, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు రజిత, మారుతీ, పొడుగు అప్పారావు, కనకయ్య, నితీశ్ గౌడ్, వనజ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రత్యేక అవగాహన సమావేశం

**ఓటర్ జాబితా శుద్ధితో ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది**

**రాష్ట్ర బీజేపీకార్యవర్గ సభ్యుడు**

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**గండిపేట్.:. ( క్రైమ్ మిర్రర్ )** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి కాటేదాన్ ప్రాంతంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో గురువా రం నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర ఎస్ఐఆర్ సహ ఇంచార్జ్ పొన్న వెంకటరమణ, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర బీజేపీకార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ ఎస్ఐఆర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నేమోని మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ అనేది ఓటర్ జాబితాను సరిచేసే ప్రత్యేక తనిఖీ కార్యక్రమమని, దీని ద్వారా అర్హులైన ఓటర్లకే ఓటు హక్కు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫేక్ ఓట్లు తగ్గడంతో పాటు ఎన్నికల ప్రక్రియ పారద ర్శకంగా, న్యాయంగా నిర్వహించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి బస్తీ, కాలనీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నవారు మురళీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బి.నర్సింహ, మజర్ భాయ్, చి.ప్రభుదాస్, కొవ్వకుల బాబు, రామారావు, శేఖర్, ఎన్ను శంకర్ రెడ్డి, జి.శంకర్, కుర్మయ్య, యాదగిరి, రాంబాబు, రాజు స్వామి, భూషణ్ మధుసూదన్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**సుబ్బారెడ్డిగూడెంలో ఘన నివాళులు**

**మిర్యాలగూడ, మే 21 (క్రైమ్ మిర్రర్):** భారతదేశంలో ఆధునిక సాంకేతిక విప్లవానికి బాటలు వేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని సుబ్బారెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా గురువారం గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో నేడు కనిపిస్తున్న కంప్యూటర్, టెలికాం రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ దూరదృష్టి కారణమని అన్నారు. యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుందనే నమ్మకంతో ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు రాజకీయ భాగస్వామ్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, గురువారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆదిముల నగేష్, బీసం వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు రామంజి సాగర్, మారగోని లింగయ్య, బీసం రాజు, కూరాకుల నాగరాజు, రామంజి వినయ్ సాగర్, మద్దెమడుగు గోపి, కూరాకుల వెంకన్న, ఇసరం సత్యం, వీరమల్ల రాజశేఖర్ గౌడ్, మంద సంగీతరావు, మంద తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లగూడా రోడ్డు పనులకు వేగం

## మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి చొరవతో అభివృద్ధి పనుల ప్రారంభం







**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని రాళ్లగూడా ప్రధాన రహదారి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయని స్థానిక బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టుండగా, సమస్యను గుర్తించిన మాజీ హోంమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. రాళ్లగూడా ప్రధాన రహదారి రోజూ వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, వాహనదారులు ఉపయోగించే కీలక మార్గంగా ఉండటంతో రోడ్డు దెబ్బతినడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు తెలిపారు. వర్షాకాలంలో గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తుండగా, పలుమార్లు ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం ఆలస్యమైందని చెప్పారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తిక్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో చర్చలు జరిపి పనులు ప్రారంభిం చేందుకు కృషి చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం రహదారి విస్తరణ, మరమ్మత్తు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయితే రాళ్లగూడా ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు పేర్కొన్నారు. రోడ్డు అభివృద్ధితో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు స్థానిక కాలనీలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాల ను ముందుకు తీసుకెళ్లడంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కార్తిక్ రెడ్డి సేవలను ప్రశంసించారు.అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో ముగిసే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ప్రజలు ఆకాంక్షించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి

## పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం.మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పిరంపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కేంద్రాలలోని రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, పీరంపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్, పీరంపల్లి గ్రామ ఉపసర్పంచ్ శాంతి మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, మురళి, మాజీ సర్పంచి జోగు వెంకటయ్య, అడ్వకేట్ యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, నక్క నరసింహులు, మోర వెంకటయ్య, వడ్డె వెంకటయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫెయిల్‌తో ఆగొద్దు.. సప్లిమెంటరీతో భవిష్యత్తు నిర్మించుకోండి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 21:** పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన డీఈఓ.. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ఉన్న సందేహాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. సప్లిమెంటరీలో ఉత్తీర్ణులై ఉన్నత చదువులు కొనసాగించే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఓటమి విజయానికి నాంది అవుతుందని, మనసుపెట్టి చదివితే జీవితంలో మంచి స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.వేసవి శిక్షణలో పాల్గొంటున్న విద్యార్థులకు ప్రతిరోజూ పెరుగన్నం పంపిణీ చేస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) సేవలు అభినందనీయమని డీఈఓ పేర్కొన్నారు. ఇందుకు ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్థిక గణాంక అధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, కోర్సు నిర్వాహకులు కర్ర కృష్ణకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో బంగారు పుస్తెలతాడు లాక్కెళ్లిన నలుగురు అరెస్ట్

## నెలరోజుల రెక్కీ తర్వాత చోరీ .. బైక్ దొంగతనం కేసూ ఛేదించిన పోలీసులు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 21:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని మండలం పరిధిలోని జప్తివీరప్పగూడెంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకుని బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు మరో బైక్ దొంగతనానికి కూడా పాల్పడినట్లు విచారణలో బయటపడింది.హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన సూరోజు భార్గవచారి, దండగల వినోద్‌కుమార్, పటాన్ అశ్రఫ్, ఏపీ రాష్ట్రం దమ్మాలపాడుకు చెందిన శివనాగ మల్లికార్జునరావును పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. నిందితులు నెలరోజుల పాటు జప్తివీరప్పగూ డెంలో రెక్కీ నిర్వహించారు. ఒంటరిగా ఉంటూ కిరాణా దుకాణం నడుపుతున్న బైసిని లక్ష్మమ్మను లక్ష్యంగా ఎంచుకున్నారు. ఏప్రిల్ 28న రెండు బైక్‌లపై గ్రామానికి చేరుకుని, ఇద్దరు గ్రామ శివారులో కాపలా కాశారు. మిగతా ఇద్దరు లక్ష్మమ్మ దుకాణానికి వెళ్లి రూ.500 నోటు ఇచ్చి చిల్లర అడిగారు.చిల్లర కోసం ఆమె ఇంట్లోకి వెళ్లగానే వెంట వెళ్లి మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కొన్నారు. బాధితురాలు కేకలు వేయడంతో నోరు మూసి చంపేస్తామని బెదిరించి పరారయ్యారు.ఈ నెల 21న చింతపల్లి గ్రామంలో గుంపుల సైదులు కల్లు గీయడానికి వెళ్లిన సమయంలో నిలిపి ఉంచిన స్ప్లెండర్ ప్లస్ బైక్‌ను భార్గవచారి, అశ్రఫ్ దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు.దొంగిలించిన బంగారు తాడును అమ్మి డబ్బులు పంచుకునేందుకు మిర్యాలగూడకు వస్తుండగా ఆలగడప టోల్‌గేట్ వద్ద పోలీసులు నలుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు పుస్తెలతాడు, మూడు మోటార్‌సైకిళ్లు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖరరాజు మాట్లాడుతూ జిల్లాలో నేరాలకు పాల్పడితే తప్పించుకోలేరనే భయం నేరస్తుల్లో కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ ఎం.లక్ష్మయ్య, సిబ్బంది నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారని చెప్పారు.



# అనాథ యువతి పెళ్లికి ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** తల్లిదండ్రులు లేని అనాథ ముస్లిం యువతి పెళ్లి ఖర్చులకు కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందించి వారి ఉధారతను చాటుకున్నారు.మండలంలోని పొదుమూర్ గ్రామానికి చెందిన సయ్యద్ నస్రిన్ అనే ముస్లిం యువతి తల్లి తండ్రులు మరణించారు. ఇటీవల ఆ యువతికి వివాహం నిశ్చయం అవగా ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో స్థానికుల ధ్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గురువారం యువతి పెళ్లి ఖర్చులకు రూ,10000 నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అంబటి పల్లిలో అండర్-14 సమ్మర్ క్యాంప్ వాలీబాల్ టోర్నమెంట్

## కోచ్ లింగంపల్లి భరత్ రావు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ

## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి గ్రామంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా అండర్-14 స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను కోచ్ లింగంపల్లి భరత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న బాలురు అత్యుత్సాహంతో తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రతి మ్యాచ్ కూడా ఉత్కంఠభరితంగా సాగి క్రీడాస్ఫూర్తిని చాటింది. విజేత జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్‌లో ప్రథమ మరియు ద్వితీయ స్థానం సాధించిన జట్లకు షీల్డులను బహుకరించి సన్మానించారు. ఈ సందర్భంగా కోచ్ లింగంపల్లి భరత్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని వారు గుర్తు చేశారు. ఆయన ప్రధానమంత్రి ఉన్న సమయంలో ఇప్పుడు వాడుతున్న ఇంటర్నెట్ ను తీసుకువచ్చి ఎంతోమంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించారని వారు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, వీరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చిరెడ్డి, బాల్ రెడ్డి, అడ్వకేట్ యాదయ్య, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటు మల్లేష్, ఉప సర్పంచ్ వడ్డే వెంకటయ్య, ఘనాపూర్ సర్పంచ్ రవీందర్ నాయక్, అతను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పుర్ర బాబు, పోతగల కృష్ణ లింగంపల్లి వెంకట్, భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి దగ్గుల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 21:** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతకు సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసి భారతదేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన దూరదృష్టి గల నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలను కాంగ్రెస్ శ్రేణులు ఎప్పటికీ మరువవని తెలిపారు. అనంతరం నాయకులు రెండు నిమిషాల మౌనం పాటించి రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ సభ్యుడు మల్లేష్ యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నే రవీందర్, చుక్క రెడ్డి, రామ్‌చంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, మస్తాన్ నాయుడు, సురేష్ నాయక్, జైయ శీను తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిగిరి పురంలో బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## శ్రీశైలం హైవే చంద్రయాన్ గుట్ట నుండి తుక్కుగుడా వరకు 84 కోట్లు మంజూరు..!




**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల కేంద్రంలోని మహేశ్వరం రోడ్డు నుండి సిరిగిరిపురం గ్రామం వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు సి ఆర్ ఆర్ నుండి మంజూరైన 60 లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి..ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సిరిగిరిపురం గ్రామంలో చాలా రోజులుగా ఈ రోడ్డు కావాలని కోరిగ్గా ఉండిందని, కాంట్రాక్టర్ చాలా రోడ్లు కాంట్రాక్టు తీసుకోవడం వల్ల ఒక్కొక్క రోడ్డు వేస్తూ ఈ రోడ్ కి వచ్చే సరికి ఎన్నికల కోడ్ రావడంతో పనులు డిలే అయ్యిందన్నారు, గత రెండు సంవత్సరాలుగా ఎంతో ప్రయత్నం చేస్తూ అధికారులను సమన్వయం చేస్తూ వస్తే ఇప్పుడు సాధ్యమైందని, 2 సంవత్సరాలుగా ఏది అడిగిన చివరికి రోడ్ల రిపేర్లు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం హ్యాం లో పెట్టమని అంటున్నారని, అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పనులు వివిధ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ఒకే కాంట్రాక్టర్ కు ఇస్తే పనులు ఎప్పుడు పూర్తిచేస్తారని, ప్రతిదాంట్లో రాజకీయ కోణంలో ఆలోచించకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు, శ్రీశైలం హైవే చంద్రన్ గుట్ట నుండి తుక్కుగుడా వరకు 84 కోట్లు మంజూరయ్యావని, తుక్కుగుడా నుండి ఇంకా ముందుకు ఇప్పుడున్న రోడ్ కు రెండింతల రోడ్ వైన్డింగ్ చేయాలన్నారు, ఫ్యచర్ సిటీ రోడ్ అడ్డం పెట్టుకుని శ్రీశైలం రోడ్డును అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారు, ఫ్యచర్ సిటీ కి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఎంత అవసరమో శ్రీశైలం హైవే కూడ అంత అవసరమన్నారు..ఈ కార్యక్రమంలో సిరిగిరి పురం సర్పంచ్ డి.కృష్ణవేణి శ్రీనివాస్, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, ఐ నర్సింహ గౌడ్,వెంకటేష్ యాదవ్, వెంకట్ రాజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, ఉప సర్పంచ్ తడకల నాగరాణి మహేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ నర్సింహ, వార్డు సభ్యులు ఆవ జంగమ్మ బీరప్ప, బండ స్వప్న నర్సింహా,కౌలోజి సత్యనారాయణ, గండికోట ఈదయ్య, గండికోట బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఈఏపీసెట్‌లో 30వ ర్యాంక్ సాధించిన కార్తిక్‌కు ఘన అభినందనలు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్

**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి సర్కిల్ పరిధిలోని ఆల్కాపూర్ టౌన్‌షిప్ ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన విద్యార్థి కార్తిక్ ఈఏపీసెట్‌లో 30వ ర్యాంక్ సాధించి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. విద్యలో ప్రతిభ కనబరిచి ఉన్నత ర్యాంక్ సాధించిన కార్తిక్‌ను స్థానిక ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, పార్టీ అధ్యక్షుడు మెరుగు జితేందర్ , కిరణ్ , పురుషోత్తం , యలాల నరేష్ , ముత్యాలు కలిసి కార్తిక్ తల్లిదండ్రులను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కార్తిక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, అతని సాధన యువతకు ఆదర్శంగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు కార్తిక్ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

# ఇన్యూమరేటర్‌కు కుటుంబ వివరాలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా జనగణన సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. జనాభా లెక్కల సేకరణలో భాగంగా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నారు. లేఅవుట్ మ్యాప్స్ ఆధారంగా తమకు కేటాయించిన ఇండ్లను గుర్తిస్తూ డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. జనగణన సర్వే ద్వారా రాష్ట్రంలోని జనాభా, కుటుంబాల పరిస్థితులు, నివాస వివరాలు తదితర అంశాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సరైన వివరాలు అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఇన్యూమరేటర్ విష్ణువర్ధన్‌కు మాజీ కౌన్సిలర్ ఉషారాణి కుటుంబ వివరాలను తెలియజేశారు. ప్రజల సహకారంతో సర్వేను సమర్థవంతంగా పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు.

# రాజేంద్రనగర్‌లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్‌లోని ఐసిఐఆర్ కేంద్ర వ్యవసాయ శాఖకు చెందిన మిల్లెట్స్ పరిశోధన కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారిక పర్యటనలో భాగంగా సందర్శిం చారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ స్థానిక బీజేపీ నాయకులు, గోల్కొండ గోషామహల్ జిల్లా ప్రభారి వై శ్రీధర్ జీ, బాబురావు, బి ధీరజ్ యాదవ్, పి రవీందర్ తదితరులు కలిసి కేంద్ర మంత్రివర్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం మిల్లెట్స్ పరిశోధన కేంద్ర ప్రాంగణంలో కేంద్ర మంత్రి మొక్కలు నాటి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి మిల్లెట్స్ పరిశోధనలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.



# వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో రిజర్వాయర్ల పరిశీలన

## ప్రజా ధనంతో నిర్మించిన నీటి ప్రాజెక్టులు ప్రజలకు ఎందుకు అందుబాటులోకి రావట్లేదని బీఆర్ఎస్ నేతల ప్రశ్న




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం కొనసాగింపు చర్యల్లో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు ఎల్ఐసీ కాలనీ శ్మశానవాటిక వద్ద ఉన్న 1 ఎంఎల్‌డీ సామర్థ్యం గల రిజర్వాయర్‌ను పరిశీలిం చారు. ప్రజా ధనంతో నిర్మించిన ఈ రిజర్వాయర్‌కు రూ.3 కోట్ల 68 లక్షలు ఖర్చు చేసి 2014 డిసెంబర్ 3న ప్రారంభోత్సవం నిర్వహించినప్పటికీ ఇప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శన మని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత వారం నిర్వహించిన వాక్ ఫర్ వాటర్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో జడిసి ఆలకాపూర్ స్పోర్ట్స్ పార్క్‌లోని 2.5 ఎంఎల్‌డీ రిజర్వాయర్ నుంచి కేవలం రెండు రోజుల పాటు మాత్రమే తూతూ మంత్రంగా నీటి సరఫరా చేసి చేతులు దులుపు కున్నారని స్థానికులు ఆరోపించారు. వాస్తవానికి ఈ రిజర్వాయర్ ద్వారా ఆలకాపూర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాలకు సంపూర్ణంగా నీటి సరఫరా చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రజలకు తగిన విధంగా నీరు అందించడం లేదని పేర్కొన్నారు.అదే విధంగా పార్కులో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ఆట వస్తువులు ఏర్పాటు చేసి, మరోవైపు “పార్కులోకి రావద్దు, వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం” అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నించారు. దీనిపై సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జలమండలి అధికారులు రిజర్వాయర్ల ద్వారా నీటి సరఫరా చేయకుండా నెతాజీ పార్క్, సెక్రటేరియట్ కాలనీ ప్రాంతాల నుంచి 250 నీటి ట్యాంకర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తూ నీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా వనరులను వినియోగించకుండా ట్యాంకర్లపై ఆధారపడటం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని విమర్శించారు.ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కృష్ణారెడ్డి కాలనీలోని 1 ఎంఎల్‌డీ సామర్థ్యం గల రిజర్వాయర్‌ను పూర్తిగా నిరుపయోగంగా వదిలే యడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని అన్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారని చెప్పుకునే నాయకులు వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ, నెక్నంపూర్ పార్టీ అధ్యక్షులు సీతారం ధూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సుమనళిని, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీలో మహిళా భవనం నిర్మాణం ఎప్పుడూ..?

### నిధులు మంజూరై ఆరు నెలలు గడిచినా ప్రారంభం కాని పనులు

### ప్రజా ప్రతినిధులు స్పందించి పనులు పూర్తి చేయాలి : కాలనీ వాసులు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో మహిళా భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం స్థానిక మహిళల్లో ఆవేదనకు కారణమవుతోంది. మహిళల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా మహిళా భవనం నిర్మించాలని నిర్ణయించి నిధులు విడుదల చేసిన ప్పటికీ, పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.మహిళా భవనం నిర్మాణం పూర్తయితే మహిళలకు సమావేశాలు, ఉపాధి శిక్షణలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక మహిళలు తెలిపారు. అయితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యమ వుతున్నాయని వారు విమర్శించారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పనులు ముందుకు సాగడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మహిళా భవనం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# రాంపూర్ లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఎల్పిఓ వర ప్రసాదరావు

**పిట్లం క్రైమ్ మిర్రర్ మూవీస్:** పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలో గురువారం బాన్సువాడ డిఎల్పిఓ వరప్రసాదరావు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.కూలీల వద్దకు వెళ్లి ఉదయం పూటనే పనికి రావాలని ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని,కూలీలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజా గౌడ్ కు పలు సూచనలు చేశారు.పిట్లం మండల ఎంపీడీవో నాగరాజు ఉపాధి హామీ మాస్టర్ లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంట అనిత–హన్మాన్లు,ఉప సర్పంచ్ మందడి శ్రీధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజి గౌడ్,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి..జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 21:** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన వివిధ దశలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితాను పరిశీలించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు తక్షణమే అన్ని నియోజకవర్గాలలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన వివిధ దశల షెడ్యూల్ వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి తహాశీల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం-కోదాడ రహదారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు సన్నబియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.



**త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..**

రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్‌ల పాలన సాగుతోంది

### సర్ ప్రక్రియ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పార్టీ సభ్యత్వ నమోదులో బాజిరెడ్డి

నిజామాబాద్: తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పరిపాలన సాగిస్తున్నాయని ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సభ్యత నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ నాయకులు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఓటరు సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం స్నేహపూర్వకంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసి కుటిల రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విట్టల్ రావు, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, తదితరులు పాల్గొన్నారు.

# దళారుకుల ధాన్యం అమ్ముకోవద్దు

### రైతులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి సూచన

ఆసిఫాబాద్: రైతులు తాము పండించిన జొన్న ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మార్కెట్ కమిటీ గోదాంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో క్వింటాల్ జొన్నలకు మద్దతు ధర రూ. 3,699 ప్రభుత్వం చెల్లించి కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుమేత విశ్వనాథ్ రావు, జైనూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, జైనూర్ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, ఆసిఫాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ హాజరయ్యారు.

# సమస్యలు ప్రస్తావిస్తే వ్యక్తిగత దూషణలా?

### ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడంలో విఫలం

### ఇసుక అక్రమ రవాణా చేస్తున్నదెవరో చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ సవాల్

పెద్దపల్లి,మే21:పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్ల సమస్యలు, మట్టి తరలింపు లాంటి అంశాలపై తాను మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడితే.. రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా.. పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న చింతకుంట విజయరమణారావు విచక్షణ కోల్పోయి మాట్లాడటం ఆయన సంస్కారానికే నిదర్శనమని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హితవు పలికారు. గురువారం పెద్దపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. లుచ్చా పని చేసేటోడికి అందరూ లుచ్చలాగే కనిపిస్తారని, దొంగ పని చేసేటోడికి అందరూ దొంగలాగే కనిపిస్తారు..'అంటూ చురకలు అంటించారు. మట్టి వ్యవహారంపై స్పందిస్తూ, తాను చెరువు మట్టిని పొలాల్లో వేయడం అనేది అప్పటి ప్రభుత్వ పథకం 'మిషన్ కాకతీయ'లో భాగం అన్నారు. చెరువులు లోతు కావాలి, మట్టి పొలాల్లో పడాలి, భూసారం పెరగాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ఆ పథకం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మైనింగ్, ఇరిగేషన్ శాఖల ద్వారా నియంత్రణ తీసుకువచ్చి రైతులకు మట్టి వినియోగం ప్రోత్సహించిందని గుర్తు చేశారు. ఇసుక అక్రమాల అంశంలో కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానం తానే తీసుకొచ్చానని, కానీ ఇప్పుడు అదే పేరుతో అక్రమ రవాణా జరుగుతోందని అన్నారు. పిట్టలఎల్లయ్యపల్లి, నారాయణపూర్, సుగ్లాంపల్లి ప్రాంతాల్లో ఇసుక డంపులు వేసి రాత్రిళ్లు హైదరాబాద్‌కు లారీలు పంపుతున్నారని గుర్తు చేశారు. ఇసుక లారీలను పట్టుకున్న అధికారులను బదిలీ చేసిన ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు, అబద్ధాలతో గెలిచారని ఆరోపిస్తూ, ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజల నమ్మకంతో ఒంటరిగానే వెళ్తానని, కొందరిలా వంద మందిని వేసుకుని తిరగాల్సిన భయం తనకు లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయ బురదజల్లే ప్రయత్నాలు మానుకుని, మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్యేకు హితవు పలికారు. వరి, మొక్కజొన్న రైతుల సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అధిక తూకాలు, ధాన్యం గ్రేడింగ్ లో జరుగుతున్న అక్రమాలు, బార్దాన్ కొరత, మట్టి-ఇసుక దందాలు, ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి వంటి అనేక అంశాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి రాత్రి పగలు అనకుండా అక్కడే తింటూ, అక్కడే పడుకుంటూ కాపలా కాస్తున్న పరిస్థితిని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు పక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి, పెద్దపల్లి వంటి ప్రాంతాల్లో గతంలో కూడా రైతులు మొక్కజొన్నను ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకున్నారని పేర్కొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు ఆధ్వర్యంలో దివంగత భారత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతిని సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి ఆరవ ప్రధాని దేశంలో సాంకేతిక విప్లవానికి టెలికాం రంగానికి ఆధ్యుడుగా అతిపిన్న వయసుకుడి ప్రధానిగా చరిత్ర కెక్కినారు.తల్లి ఇందిరాగాంధీ మరణానంతరం అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు.భారతదేశానికి కంప్యూటరీకరణ ప్రోత్సహించి టెలికం కమ్యూనికేషన్ రంగాన్ని విస్తరించడం కీలకపాత్ర పోషించారు.దీనివల్లే దేశంలో ఐటీ విప్లవానికి పునాది పడింది.ఓటింగ్ వయస్సు తగ్గింపు 1982 లో రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు పొందే వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు.స్థానిక స్వ పరిపాలన సంస్థలను పంచాయతీరాజ్ బలోపేతం చేయడానికి కృషి చేసారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉప సర్పంచ్ మల్లమాధవి వెంకటేశం మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ డిసిసి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎండి కుర్షిద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త ఈతప రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి కాసుల వెంకన్న పాలకూర వెంకటేశం చిలుగూరు సత్తిరెడ్డి కొండూరు సాయి వార్డ్ మెంబర్ సుంకి మహేందర్ ఎమ్మె లక్ష్మయ్య ఎమ్మె మల్లేశం ఎదురుగట్ల బాల నరసింహ పోలేపాక గోపాల్ పోలేపాక కృష్ణ కూర వెంకన్న బుర్ర నరసింహ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### జిల్లా గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లా గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాల ముదిగొండ నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించుటకు హైస్కూల్ స్థాయి విద్యార్థులకు చిత్రలేఖనం మరియు పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ సంరక్షణకు సంబంధించిన సందేశాలను తమ చిత్రాలు మరియు పాటల ద్వారా చక్కగా ప్రదర్శించారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి తెలుగు ఉపాధ్యాయులు సి.ఆర్.పి వీరయ్య తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ మరియు బాధ్యతాభావం పెంపొందించాలని వారు సూచించారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి

పెద్దపల్లి,మే21:కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేపట్టాలని తహసీల్దార్ మద్దసాని రమేష్, ఎంపీడీవో తూమట్ల విజయ్ కుమార్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, నవాబుపేట, గాగి రెడ్డిపల్లె, ఇందుర్తి, గునుకులపల్లి, ఓగులాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ట్రాక్టర్లను అందుబాటులో ఉంచుకొని వెనువెంటనే రైస్ మిల్లులకు ధాన్యాన్ని అన్లోడ్ కి పంపించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, నాయకులు చిట్టిమల్ల రవీందర్, బడుకోలు దేవేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతలు మండే ఎండలో అరిగోస...

# ఆదుకునే నాధుడేడి..?

- మిల్లర్ల దోపిడీ...అధికారుల వత్తాసు...
- రవాణా బంద్...హమాలీల కొరకు ముప్పేట తిప్పలు...
- సివిల్ సప్లై అధికారులు మిల్లర్లకు వత్తాసు...
- వర్షం వస్తే రైతు ఆరుగాలం శ్రమ వృధా...
- చౌటుప్పల్ లో నత్త నడకన ధాన్యం కొనుగోలు ...
- సింగిల్ విండోస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి



**చౌటుప్పల్, మే 21 : క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ సప్లై అధికారులు మిల్లర్లకు వత్తాసు పలుకుతూ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు.

**అయ్యో పాపం అన్నదాతలు....**

ఆరుగాలం చెమటోడ్చి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు మండే ఎండలో అరిగోస పడుతున్నారు. చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచినా, అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల మాయాజాలం వల్ల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలో మొత్తం 21 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 5, ఐకేపీ మహిళా సంఘాల (ఐకేపీ) ఆధ్వర్యంలో 12, స్వచ్ఛంద సంస్థ (పీపిసి) ఆధ్వర్యంలో మరో 4 కేంద్రాలు నడుస్తున్నాయి. అయితే కేంద్రాలు కాగితాలకే పరిమితమయ్యాయే తప్ప, ధాన్యం కొనుగోళ్లు మాత్రం వేగవంతం కావడం లేదు. ఇప్పటివరకు కనీసం 25 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోంది.

**మిల్లర్ల 'దోపిడీ'..అధికారుల వత్తాసు...**

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పక్కనబెట్టి, మ్యాశ్చూర్ (తేమ శాతం) కరెక్ట్‌గా ఉన్నప్పటికీ క్వింటాలుకు 5 కిలోల పైగా అదనంగా తూకం వేస్తూ తమ రైతులను నిలువునా దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఎండ వేడిమికి లారీల్లోనే రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండటం వల్ల బరువు తగ్గుతోందని, ఆ భారాన్ని కూడా రైతులపైనే వేస్తూ 'తరుగు, తాలు' పేరుతో మరింత దోపిడీకి తెరలేపారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . సివిల్ సప్లై అధికారులు మాత్రం క్షేత్రస్థాయికి వచ్చి రైతుల బాధలను ఆలకించాల్సింది పోయి, మిల్లర్లకే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రవాణా బంద్.. హమాలీల కొరతతో ముప్పేట తిప్పలు...**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని వాహనాలు లేవు. ఒకవేళ లారీలు మిల్లుల వద్దకు వెళ్లినా అక్కడ అన్‌లోడ్ చేయడానికి హమాలీలు రావడం లేదు. మిల్లర్లు ఇచ్చే హమాలీ కూలీ చాలడం లేదని వారు నిరసన తెలుపుతుండటంతో, దిక్కుతోచని స్థితిలో రైతులు తమ సొంత డబ్బులను అదనంగా చెల్లించి హమాలీలతో అన్‌లోడ్ చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అంతేకాకుండా ధాన్యం మిల్లుల వద్ద వెంట వెంటనే అన్లోడ్ కాకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లోడ్ చేసుకోవడానికి లారీలు రావడం లేదని రైతులు వాపోతున్నారు . దీంతో కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలు రెండు రోజులకు మూడు రోజులకు ఒక్కసారి లోడ్ చేయాల్సిన పరిస్థితి ఉంటే తమకు కూలి గిట్టుబాటు కావడం లేదని, అలా అయితే తాము పనిచేయలేమని, తాము వేరే పనులకు వెళ్లిపోతామని హమాలీలు చెప్తున్నారని రైతు భయాందోళనలకు గురవుతున్నారు.

**సివిల్ సప్లై అధికారులు మిల్లర్లకు వత్తాసు...:**
**సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి**



చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ సప్లై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, లోడింగ్, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్, హమాలీల సమస్యలను, అదనంగా ధాన్యం తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న విషయాలను సివిల్ సప్లై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోకుండా, మిల్లర్ల కే వత్తాసు పలుకుతున్నారని, దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. లేదంటే వర్షం కురిస్తే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం నీటి పాలవుతుందని, రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారని దామోదర్ రెడ్డి తెలిపారు. అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోతే రైతులతో కలిసి, ధాన్యం బస్తాలతో జాతీయ రహదారిని స్తంభింప చేస్తామని చింతల దామోదర్ రెడ్డి హెచ్చరించారు.



## ఎం.పీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ సమావేశం

### పాల్గొన్న కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్

**ఎల్బీనగర్ మే 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అల్కాపురిలోని స్వాగత్ గ్రాండ్ హోటల్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అధ్యక్షతన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సమక్షంలో నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొన్నారు.ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని పలు ముఖ్య అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కొత్తపేట డివిజన్ అభివృద్ధి మరియు ప్రజా సమస్యలపై మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహెతో, అన్ని రకాల శాఖల అధికారులు, మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొని తమ తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

## డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా, మే 21, క్రైమ్ మిర్రర్ :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో కొండమడుగు, బీబీనగర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణాల పురోగతి, మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనులను సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొండమడుగు గ్రామంలో మొత్తం ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారో, ప్రస్తుతం ఎన్ని ఇండ్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు కోరారు. ముఖ్యంగా కరెంటు కనెక్షన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న విద్యుత్ మరియు డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిష్పాక్షికంగా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ అలివేలు, నిజంగా ఈ శ్రీరాములు, పంచాయతీరాజ్ అధికారి దాసయ్య మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో మంటలు

### దాదాపు వంద ధాన్యం బస్తాలు బుగ్గి

ఖమ్మం,మే21 ): ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడంతో ఆ మంటలు గాలికి వ్యాపించి కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యం బస్తాలకు అంటుకున్నాయి. దీంతో అక్కడ కాంటాలు వేసి ఉంచిన వరి బస్తాలు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. రైతులు వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, గాలులు బలంగా వీయడంతో మంటలు అదుపులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినా స్పందన ఆలస్యమైందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో సుమారు వంద ధాన్యం బస్తాలు దగ్ధమయ్యాయని, లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి రాకపోతే ఇంకా పెద్ద ఎత్తున ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం - తీసుకోవలసిన జాగ్రత్తలు

### ఖమ్మంలో పుస్తకావిష్కరణ చేసిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలి

### సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి విజ్ఞప్తి





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తేదీన అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలని డిపో స్పేర్ సస్పెన్షన్లు రిమూవల్స్ ఇంక్రిమెంట్ల కోతలు లేని సంపూర్ణ ఉద్యోగ భద్రత ఆర్టీసీ కార్మికులకు కల్పించాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఖమ్మం బస్ డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కేంద్రం అనేక అధ్యయనాలు చేసి రూపొందించిన "ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం–తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే పుస్తకాన్ని ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు పిట్టల సుధాకర్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు లతో కలిసి లింగమూర్తి ఆవిష్కరించారు. పుస్తకావిష్కరణ చేసిన లింగమూర్తి ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే సందర్భంగా ఎదురయ్యే సమస్యలను వచ్చే నష్టాలు. ఇబ్బందులు ముందే గుర్తించి వాటిని ముందే పరిష్కారం చేయాలని ముందు చూపుతో అధ్యయన బృందాలతో అధ్యయనం చేసి తాజా పరిస్థితులను ఆర్టీసీ యాజమాన్యానికి ఆఫీసర్స్ కమిటీకి ప్రభుత్వానికి అభిప్రాయాలు తెలిపిన ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూఎఫ్ ఒక్కటేనని పేర్కొన్నారు. టిజిఎస్ ఆర్టీసీ కార్మికులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని విలీన ప్రక్రియలో వచ్చే అనేక సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు వీలుగా అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలని జూన్ 2వ తేదీన అపాయింటెట్ డేట్ ను ప్రకటించి అమలు చేయాలని విలీనం ప్రక్రియ ప్రారంభం కంటే ముందే పరిష్కారం కావలసిన సమస్యలు లయబులిటీస్ ను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని అందుకోసం మెజార్టీ యూనియన్ ను నిర్ణయించడానికి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కార్మికుల కోసం కార్మికులే నిర్వహించుకుంటున్న ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) ఎన్నికలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం సహకరించాలని ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ సదుపాయం లేనందున ప్రత్యామ్నాయంలో భాగంగా ఉన్న సంక్షేమ పథకాలైన స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ (ఎస్ ఆర్ బి ఎస్) సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబ ప్రయోజనం కోసం నిర్వహిస్తున్న స్టాఫ్ బెన్వలెంట్ అండ్ త్రిఫ్ట్ ఫండ్ (ఎస్ బిటి) లను విలీనం అనంతరం కూడా కొనసాగించాలని విలీనం అనంతరం కూడా ఆర్టీసీ విస్తరణ అభివృద్ధి కోసం ఆలోచన చేయాలని ఆర్టీసీ ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని విలీనం అనంతరం కూడా ప్రస్తుత వైద్య సదుపాయాలు కొనసాగించాలని రిటైర్ అయిన వారి సమస్యలు పరిష్కరించాలని కార్మికులకు అనుకూలంగా సర్వీస్ కండిషన్లు మార్పు చేయాలని మెడికల్ అన్ ఫిట్ అవుతున్న డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించాలని అదనపు మానిటరీ బెనిఫిట్ స్కీమ్ ను విలీనం అనంతరం కూడా కొనసాగించాలని ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల అప్పీళ్లను సత్వరమే సానుకూలంగా పరిష్కరించాలని మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విలీన ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో మరికొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున ఆయా సందర్భాల్లో యూనియన్ల అభిప్రాయాలను పరిశీలించి విలీన ప్రక్రియను పూర్తి చేయాలని లింగమూర్తి ప్రభుత్వానికి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. రీజయన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీ నుండి 24 వరకు ఆర్టీసీలో కార్మికులు సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేశారని ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి అన్ని కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి 11% వేతన సవరణ చేస్తూ యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు అంగీకారం తెలిపుతూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టమైన ప్రకటన చేస్తూ సమ్మె విరమణ చర్యలు తీసుకున్నందుకు వారు ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్ )రాష్ట్ర కమిటీ తరపున ఆర్టీసీ కార్మికుల విలీనంపై అనేక అధ్యయనాలు చేసి రూపొందించిన పుస్తకాన్ని కార్మికులందరూ తప్పకుండా చదవాలని మాధవరావు సుధాకర్ లు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం డిపో మేనేజర్ కార్యాలయం గ్యారేజీ సెక్షన్ ట్రాఫిక్ సెక్షన్ అధికారులకు,సూపర్వైజర్లకు ఆర్టీసీ కార్మికులందరికీ పుస్తకాలు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిళ్ల రోశయ్య గ్యారేజ్ నాయకులు ఎన్.వీరా చారి ఏ.శ్రీనివాస్ బాలాజీ ఉషారాణి జి.బాబు శేషగిరి ఎం.బాబు యాకూబ్ పి.వి.చారి మల్లికార్జున్ బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.